
ఆలయ ధర్మకర్త మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్త, పాలకుర్తి నియోజకవర్గం లోని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణానికి చెందిన కర్నే రమేష్ శుక్రవారం మృతి చెందాడు. దీంతో ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఈవో నందూరి రజనీకుమారి, అర్చకులు , ధర్మకర్తల మండలి సభ్యులు, సిబ్బంది రమేష్ మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన అకాల మరణం తొర్రూరు పట్టణానికి తీరని లోటని అన్నారు.




అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
శనివారం 04 ఫిబ్రవరి 2023



వివోఏల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలి

నవతెలంగాణ - ములుగు

వివోఏల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలన ములుగు జిల్లా వివోఏలు కోరారు. శుక్రవారం ములుగు జిల్లా ఐకేపీ వీవోఏల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శెట్టి మంజుల ఆధ్వర్యంలో జిల్లా వీవోఏలు ములుగులోని ఎమ్మె ల్యే క్యాంప్‌లో ఎమ్మెల్యే సీతక్కకు వినతి పత్రాన్ని అందజేప వారు మాట్లాడారు. వివోఏలకు నెలకు గౌరవ వేతనం రూ. 15000 ఇవ్వాలన, ఉద్యోగభద్రత, డ్రెస్ కోడ్,ఇన్సూరెన్స్ తదితర వాటిపై అసంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యేగా మాట్లాడాలని కోరారు. అనంతరం వీవోఏల క్యాలెండం ఆవిష్కరించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి స్వామి, కోశాధికారి రమణి, మండలా అధ్యక్షులు కార్యదర్శులు అన్నపూర్ణ, రవీందర్, రమేష్ పాల్గొన్నారు.

24 గంటల కరెంటు హుళక్కేనా?



- కరెంటు కోతలు.. రైతులకు వాతలు...
- 15 రోజులుగా తీవ్ర ఇబ్బందులు
- రాత్రి వేళ బావుల వద్దే.. రోజుకు 9 గంటలే...

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 24 గంటల వ్యవసాయ విద్యుత్ సరఫరా ఎండమావిగా మారే ప్రమాదం ఏర్పడింది. 15 రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో రోజుకు 9గంటల విద్యుత్ మాత్రమే వ్యవసాయానికి ఇస్తున్నారు. సమయపాలన లేకుండా విద్యుత్ అధికారులు త్రీఫేస్ కరెంటు ఎప్పుడు ఇస్తరో, ఎప్పుడు బంద్ చేస్తరో తెలియక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా రైతులు బావుల వద్దే పడిగాపులు పడుతున్నారు. సబ్‌స్టేషన్ సిబ్బందికి 20-30 నిమిషాల ముందు సమాచారం ఇచ్చి త్రీఫేస్ కరెంటు ఇవ్వమని ఆదేశాలిస్తుండడం గమనార్హం. పగటి పూట కరెంటు మాత్రం సమయపాలన లేదని దీంతో మక్కలు, పత్తి, మిర్చికి నీరు పెట్టుకోలేకపోతున్నామని, పరిస్థితి ఇలాగే కొనసాగితే పంటలు ఎండిపోవడం ఖాయమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కరెంటు కోతలపై ఎవరూ బయట మాట్లాడొద్దని ఎన్‌పీడీసీఎల్ సీఎండీ ఆదేశాలిచ్చినట్లు ఆ శాఖలో ప్రచారం జరుగుతోంది. అయితే దేశంలో ఎక్కడ లేని విధంగా 24 గంటలపాటు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేసే రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమొక్కటేనని ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంది. గత నెల రోజులుగా విద్యుత్ డిమాండ్ రాష్ట్రంలో గణనీయంగా పెరిగింది. కానీ పెరిగిన వ్యవసాయ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి లేకపోవడంతో వ్యవసాయానికి సరిపోనూ విద్యుత్‌ను సరఫరా చేయలేకపోతున్నారు. విద్యుత్ సరఫరా సంక్షోభంపై విద్యుత్ అధికారులు స్పందించడం లేదు. క్షేత్రస్థాయి అధికారులకు ఎలాంటి సమాచారం బహిర్గతం చేయొద్దన్న ఆదేశాలివ్వడంతో అధికారులు, సిబ్బంది పెదవి విప్పడం లేదు. దీంతో కరెంటు సరఫరాలో అనిశ్చితస్థితి నెలకొంది. ఇస్తున్న కరెంటు కూడా రాత్రి వేళలో తప్పా పగటిపూట సరఫరా చేస్తున్న దాఖలాలు లేవు. ఇప్పటికే సబ్‌స్టేషన్ల ముందు రైతులు ధర్నాలు చేయడం ప్రారంభమైంది. త్వరలో పెద్ద ఎత్తున రైతులు ఆందోళనలకు దిగే ప్రమాదం లేకపోలేదు. రాత్రిపూట మాత్రమే కరెంటు ఇస్తుండడంతో రైతులు బావుల వద్దనే పడుకుంటున్న దుస్థితి నెలకొంది. మళ్లీ రైతులు పాత రోజులను గుర్తు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా నిరంతర విద్యుత్‌ను సరఫరా చేసి, నిర్దిష్ట వేళలను ప్రకటించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



రాత్రి కరెంటుతో పరేషాన్ : బానోతు కిషన్‌నాయక్, దుబ్బతండా, పాలకుర్తి

సర్కార్ 24 గంటల కరెంటు ఇస్తమని ఇప్పుడు మాత్రం ఇస్తలేదు. కరెంటు ఎప్పుడుంటదో, ఎప్పుడు పోతదో తెలుస్తలేదు. రాత్రి పూట కరెంటు ఇస్తుండడంతో కరెంటు మోటార్లు పెట్టేందుకు వెళ్లి ప్రమాదాలకు గురవుతుంద్రు. కరెంటు కోతలు ఎక్కువైనయ్. కరెంటు కోసం ఎదురుచూస్తానం. బాయిల దగ్గరనే పడికాపులు కాస్తానం. పరిస్థితి ఇట్లనే వుంటే వరి ఎండిపోవుడు ఖాయం. కరెంటు కోతలు లేకుండా ఉదయం 6.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు ఇయ్యాలె.



పగటిపూట కరెంటియ్యకపాయే..: మునావత్ లచ్చిరాం, సూర్యతండా, రాయపర్తి

రాత్రి పూట కరెంటు ఇస్తాంద్రు.. కాని పగటి పూట కరెంటిస్తలేరు. నాకు మూడెకరాల భూమి వుంది. ఇందులో రెండెకరాలు వరి, ఎకరం మక్కలు, మరో 4 ఎకరాలు కౌలు తీసుకొని మక్కలు పెట్టినా.. పగలు కరెంటు ఎప్పుడొస్తదో, ఎప్పుడు పోతదో తెలుస్తలేదు. కరెంటు రాక నీళ్ల పెట్టలేకపోతున్నం. మక్కలు, వరి పొలాలు ఎండిపోయేటట్టున్నయ్. రాత్రి యాలలో వరికి నీళ్ల పెట్టుకుంటానం.. పగలు కరెంటు లేక మక్కలు, మిర్చి, పత్తికి నీళ్ల పెట్టలేకపోతానం.



యాల లేదు.. పాల లేదు.. : బెల్లి సాంబయ్య, పెర్కవేడు, రాయపర్తి

కరెంటు ఇయ్యడానికి, తీసేయడానికి యాల లేదు, పాల లేదు. ఎప్పుడొస్తదో, ఎప్పుడు తీసేస్తరో తెలుస్తలేదు. రాత్రినక, పగలనక బావుల దగ్గరికి తిరుగుతూ అలసిపోతానం. రెండెకరాల చెల్క వుంది ఇందులో 10 గుంటల్లో పొలం, మిగతాది మక్కలు పెట్టినా.. నీళ్ల లేక ఎండిపోతాంది..



త్రీఫేస్ కరెంటుకు కోత : నల్లెల ఇదేందర్, శాయంపేట

నా సొంతంగా 4 ఎకరాలుంటే మరో 2 ఎకరాలు కౌలుకు తీసుకొని 20 గుంటల్లో పసుపు, ఐదున్నర ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నా.. కరెంటు కోతలతో పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. సాగుకు త్రీఫేస్ కరెంటుకు కోత పెడుతూ ఇబ్బందులు పెడుతున్నరు. మూడ్రోజులపాటు కరెంటు ఎప్పుడొస్తదో, ఎప్పుడో పోతదో తెలుస్తలేదు. మూడు రోజుల తరువాత ఉదయం 8 గంటలకు కరెంటు ఇచ్చి, మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఇస్తున్నరు. రాత్రి 10 గంటల నుండి తెల్లవారు జామున 5.00 గంటల వరకు ఇచ్చేవారు. ఒక్కోసారి మధ్యాహ్నం 12.00 గంటలకు ఇచ్చి సాయంత్రం 6.00 గంటలకు కట్ చేస్తున్నరు. మళ్లీ రాత్రి 12.00 గంటలకు కరెంటు ఇచ్చి తెల్లవారుజామున 5.00 గంటలకు కట్ చేస్తున్నరు. యాసంగి సీజన్‌లో మక్కలు ఎక్కువ సాగుచేస్తున్నరు. మిర్చి, అరటి తోటలు, పుచ్చ తోటలు సాగవుతున్నయి.



బావుల వద్ద పడిగాపులు : హింగే నర్సింగరావు, చింతలపల్లి, ఎల్కతుర్తి

కరెంటు ఎప్పుడిస్తరో, ఎప్పుడు పోతదో తెల్వక బావుల వద్దనే పడిగాపులు పడ్తానం. యాసంగిలో 8 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నా.. కరెంటు సరిగ్గా ఇస్తలేరు. రోజు మొత్తం మీద 10 గంటల కరంఎటు కూడా సరిగ్గా రావడం లేదు. సబ్ స్టేషన్ ముందు ధర్నా చేసినా పట్టించుకున్న నాథుడు లేడు. కరెంటు ఎప్పుడొస్తదో, ఎప్పుడు పోతదో తెలుస్తలేదు.



చైర్మన్, వైస్ చైర్మన్‌పై
కౌన్సిలర్ల అవిశ్వాసం

ప్రత్యేక సమావేశం కోసం అదనపు కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్ పై మెజార్టీ కౌన్సిలర్లు అవిశ్వాసాన్ని ప్రకటించారు. ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్‌కు చెందిన 11మంది కౌన్సిలర్లు, కాంగ్రెస్‌కు చెందిన 8మంది కౌన్సిలర్లు అదనపు కలెక్టర్ కు ఇచ్చిన నోటీస్ పై సంతకాలు చేశారు. కౌన్సిలర్లు బండ పద్మ నాగరాజు, కే.శ్రీనివాస్, దయాకర్, పాక రమ, అరవింద రెడ్డి, జూకంటి లక్ష్మి, పేర్ని స్వరూప, ఎం.చంద్రకళ, నీల శ్రీజ, అనిత, గాదపాక రామచంద్రం, గంగరబోయిన మల్లేశం, ముస్తాల చందర్, రామగళ్ళ అరుణ, వంగాల కళ్యాణి, మోతే కమలమ్మ, మంత్రి సుమలత, జక్కుల అనితలు అవిశ్వాసం ప్రకటించిన వారిలో ఉన్నారు. గత నెల 25 నుండి అధికార పార్టీ కౌన్సిలర్లు అసమ్మతి జెండా ఎగురవేసి ఇప్పటి వరకు క్యాంపులో ఉన్న విషయం తెలిసిందే. రెండు రోజుల నుండి కౌన్సిల్ ప్రత్యేక సమావేశం కోసం కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చేందుకు ప్రయత్నించగా పలు కారణాలతో సాధ్యపడలేదు. పార్టీ అధిష్టానం కూడా కౌన్సిలర్లను సముదాయించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. కాంగ్రెస్ కౌన్సిలర్లు కూడా అసమ్మతికి అధికార పార్టీ కౌన్సిలర్లతో కలిసి రావడంతో తగిన సంఖ్యాబలం సమకూరినట్లైంది. జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్ ల భవిష్యత్తు త్వరలో పెట్టబోయే మున్సిపాలిటీ ప్రత్యేక సమావేశంలో తేలనుంది.




గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి

- వ్యకాసా రాష్ట్ర సహాయ కార్యదర్శి బిరెడ్డి సాంబశివ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా గ్రామ ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బిరెడ్డి సాంబశివ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజాసంఘాల పిలుపుమేరకు శుక్రవారం మండల కేంద్రంలో గుడిసవాసులకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నుండి డప్పు చప్పుళ్లతో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టి తహసీల్ ఎదుట ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా బిరెడ్డి సాంబశివ మాట్లాడుతూ... పస్రా పరిధి శివారు సర్వేనెంబర్-109లోని ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. గుడిసె వాసులకు కనీస అవసరాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గుడిసెవాసులకు రూ.5లక్షలతో పక్కా ఇండ్లు నిర్మించవ్వాలన్నారు. నేటి నుంచి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి గుడిసెలు వేసుకున్న పేదలందరికీ హక్కుపత్రాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే పేదలు, వ్యవసాయ కూలీలను ఐక్యం చేసి ప్రభుత్వాన్ని గద్ద దించే వరకు దశలవారి పోరాటాలను ఉదతం చేస్తామని హెచ్చరించారు. కాగా ధర్నాకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శ తుమ్మల వెంకట రెడ్డి సంఘీభావం తెలిపారు. రైతు సంఘం నాయకుడు తీగల ఆగిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పొదిళ్ల చిట్టిబాబు, ప్రజా సంఘాల నాయకులు అంబాల పోషాలు, కడారి నాగరాజు, గుండు రామస్వామి జటబైన రమేష్, పల్లపు రాజు, కందుల రాజేశ్వరి, సరిత, సువర్ణ, సకినాల రాజేశ్వరి, పాయం శారద, అంబల మురళి, అరుణ, రాంబాబు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

వరంగల్ : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు సీహెచ్ రంగయ్య, సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఎదుట ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో సీఐ టీయూ జిల్లా అధ్యక్షుడు సాగర్ అధ్యక్షతన మహ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ప్రజా సంఘా లు సీఐటీయూ, ఐద్వా, డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ ఆవాజ్, పీఎస్ఎం సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నినాదాలు చేశారు. 58 జీఓ ప్రకారం అర్హులైన పేదలకు పట్టాలు ఇచ్చి పక్కా ఇల్లు కట్టి ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్న వాళ్ళకు డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలని, 100 గజాల లోపు జాగ ఉన్న వాళ్ళకు రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో ఏండ్ల తర బడి కార్మికులు, పేదలు ఇండ్ల కిరాయి కట్టలేక చాలి చాలని వేతనాలతో దుర్భర జీవితాలు గడుపుతున్నారన్నారు. వారు ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారన్నారు. రెండు పడక గదుల ఇండ్ల కోసం వేలాది మంది దరఖాస్తు చేసుకున్నా ఎవరికీ ఇండ్లు అందివ్వడం లేదన్నారు. వరంగల్ నగరంలో నూతనంగా వేసు కున్న గుడిసెలలో మౌలిక వసతులు కల్పించే దుకు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ రవికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మ్మార్తి, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎండి బషీర్, పీఎస్ఎం జిల్లా కార్యదర్శి దుర్గయ్య, సీఐటీయూ జిల్లా కోశాధికారీ సింగారపు బాబు, సీఐటీయూ జిల్లా నాయకులు శ్రీనివాస్, పాషా, ఐద్వా జిల్లా నాయకులు భవాని, ప్రత్యూష, పాల్గొన్నారు.



ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలి

ములుగు : ములుగు మండల వ్యాప్తంగా చాలామంది నిరుపేదలు ఇంటి స్థలాలు, ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, పేదలందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు, డబుల్ బెడ్ రూంలు ఇవ్వా లని ఏఐకేఎస్, డీవైఎఫ్, సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ములుగు తహ శీల్దార్ కార్యాలయంలో శుక్రవారం డిప్యూటీ తాహ సిల్దార్ చంద్రశేఖర్‌కు శుక్రవారం వినతిపత్రం అం దించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు యండి అమ్జద్ పాషా, రైతు సంఘం జిల్లా కార్యదర్శి యండి గఫూర్ పాషా, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బోడ రమేష్, డీ వైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ మాట్లా డారు. గత ప్రభుత్వాలు పేదల కోసం ఇంటి స్థ లాలు కేటాయించి పంచిన ఇండ్ల స్థలాలను మళ్లీ ఇప్పటి ప్రభుత్వం అభివద్ధి పేరుతో ప్రభుత్వ కా ర్యాలయాల నిర్మాణం పేరుతో లాక్కోవడం హేయమైన చర్య అన్నారు. ములుగు ప్రాంతంలో డబుల్ బెడ్ రూములు పూర్తి స్థాయిలో నిర్మించ డంలో నిర్లక్ష్యం నెలకొందన్నారు. మండలంలో ఉన్న నిరుపేద ప్రజలకు ఇల్లు స్థలాలు, ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పురుషోత్తం తిరుపతి రాజేశ్వరి, రాదమ్మ, నగేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



పజా సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి : ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయ ఁకులు డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్ర ప్రజా సంఘాల పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని తహసి ల్దార్ కార్యాల యం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాటా డుతూ... నిలువ నీడలేని నిరుపేదలు, కార్మికులు, రైతులు వ్యవ సాయ కార్మికులు, మహిళలు, ఆదివాసీలు యువ జనులు, విద్యార్థులు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ అన్ని కులాల పేదలు ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు గూడు కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాల న్నారు. భూపాలపల్లి పట్టణంలో అద్దెకు నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల స్థలాలకి ఇవ్వాలని, భూపాలపల్లిలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇల్లు లేని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ ఎండి ఇక్బాల్‌కు అందించారు. సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు, కాంపేటి రాజయ్య, చెన్నూరి రమేష్, టీఏజీఎస్ అధ్యక్ష కార్యదర్శులు పొలం రాజేందర్ ,సూదుల శంకర్, ఇల్లు లేని నిరుపేదలు, రైతులు ,వ్యవసాయ కార్మికులు, ఆదివాసీలు యువకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



వరంగల్‌లో ఘోర అగ్ని ప్రమాదం

- పాత ఫర్నిచర్ షాప్‌కు మంటలు అంటుకొని లక్షల్లో ఆస్తి నష్టం

నవతెలంగాణ - మట్టెవాడ

వరంగల్ జిల్లా కేంద్రంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. వరంగల్ అండర్ బ్రిడ్జ్ ప్రాంతంలోని బట్టల బజార్ బ్రిడ్జ్ రోడ్ రాజ శ్రీ గార్డెన్ ముందు ఉన్న పాత ఫర్నీచర్ దుకాణాల్లో ఒక్కసారిగా మంటలు ఎగిసి పడ్డాయి. ఇక్కడ చుట్టూ పాత ఫర్నిచర్ దుకాణాలు అధిక సంఖ్యలో ఉండడంతో అగ్ని కీలలు సులువుగా ఒక షాపు నుండి మరొక షాపుకి వ్యాపిస్తూ మంటలు అంటుకోవడంతో ఆస్తి నష్టం ఎక్కువగా జరిగింది. మంటలు ఒక్కసారిగా ఎగిసి పడుతూ దట్టమైన పొగలతో అగ్నికీలలు బయటికి రావడంతో గమనించిన స్థానికులు పోలీసులతో పాటు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో మంటలు ఆర్పే పనిలో నిమగ్నమయ్యారు. గంటల తరబడి శ్రమించి మంటలను ఆర్పి వేశారు. ఈ అగ్ని ప్రమాదంలో పాత ఫర్నిచర్ దుకాణాల యజమానులకు అపార నష్టం వాటిల్లిందని బాధితులు, స్థానికులు, పోలీసులు తెలిపారు.



ప్రజా సమస్యలను గాలికొదిలేసిన ప్రభుత్వం

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలేసిందని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్ర శుక్రవారం తొమ్మిదో రోజుకు చేరుకుంది. ఉదయం కేటీకే - 6 ఇంక్లైన్‌లో ఐఎన్టీయూసీ సింగరేణి కార్మికులతో నిర్వహించిన గేట్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి పాల్గొని, సింగరేణి కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలను వివరించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి పట్నా అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో గాంధీనగర్, ఎల్బి నగర్, బానోత్ వీధి, లక్ష్మీ నగర్, శాంతినగర్, హనుమాన్ నగర్ వరకు కొనసాగింది. పలు కాలనీలల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇంటింటా తిరుగుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యాలు, స్థానిక ఎమ్మెల్యే హామీల వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలని కోరారు. టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వెంపటి భువనసుందర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రెసిడెంట్ భట్టు శ్రీలత - కరుణాకర్, ఐ ఎన్ టి యు సి నాయకులు జోగ బుచ్చయ్య, బుర్ర కొమురయ్య, పసునూటి రాజేందర్, వేణుగోపాల్, కౌన్సిలర్ దాట్ల శ్రీను, పృథ్వీ, చుంచుల మహేశ్, పిప్పాల రాజేందర్, అంబాల శ్రీనివాస్, పొనకంటి శ్రీనివాస్, మదూకర్ రెడ్డి, బౌతు రాజేశ్ పాల్గొన్నారు.

గొర్లకు బదులు నగదు బదిలీ చేయాలి : జీఎంపీఎస్

- జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండో విడత గొర్ల పంపిణీ కాకుండా నగదు బదిలీ చేయాలని గొర్ల మేకల పెంపకం దారుల సంఘం(జీఎంపీఎస్) జిల్లా అధ్యక్షుడు చేపూరి ఓదెలు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఓదెలు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమల అభివద్ధి చేయాలనే లక్ష్యంతో మొదటి విడుత గొర్ల పంపిణీ చేసినప్పటికీ దళారులు పశు వైద్యాధికారులు కుమ్మక్కై అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరకపోగా గొల్ల కురుమలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండో విడత గొర్ల పంపిణీ కాకుండా గొర్లకు బదులు నగదు బదిలీ చేయాలని, గొర్ల మేకల కాపరులు మతి చెందితే రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, గొర్లు మేకలకు ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ధర్నాలు ఆందోళనలు, నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయ ఏవో మహేష్‌బాబుకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గొర్రె అనిల్, జిల్లా నాయకులు అక్కల బాబు, సకినాల మల్లయ్య, కొమురయ్య బుర్రి కుమారస్వామి ,ఒగ్గు కళాకారుల సంఘం అధ్యక్షుడు ఉడుత మల్లయ్య, మండల నాయకులు జునువాల వివేక్ ,తొట్ల మహేష్, సంగ రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

నర్మెట : గొర్రెలకు బదులు నగదు బదిలీ చెయ్యాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు మోటే దేవేందర్, జిల్లా కార్యదర్శి సాదం రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జీఎంపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి తహసీల్దార్‌కు వినతపత్రం అందజేశారు. సంఘం మండల గౌరవ అధ్యక్షులు నక్కల గట్టయ్య.కాసు కనుకయ్య, ముక్కెర మహేందర్, పులిగిల్ల సిద్దయ్య, శ్రీపతి కుమార్, పులిగిల్ల రాజు, శ్రీపతి మల్లయ్య తుప్పుర్ నాగరాజు, మార్క వెంకటేష్, ముడిక గట్టుమల్లు, అప్పల కుమార్, మార్క వెంకన్న పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న గొర్లకు బదులుగా నగదు బదిలీ ఇవ్వాలని జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎక్కల రాజవీరయ్య మండల అధ్యక్షులు కుక్కల రాజు అన్నారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సొసైటీ ఉపాధ్యక్షులు కుమారస్వామి, మండల కార్యదర్శి జిల్లెల్ల రవీందర్, నక్క శ్రీను, మంచాల ఐలయ్య కుంచాల అనిల్, తదితరులు పాల్గొన్నారు.




ముగ్గురు గంజాయి రవాణాదారుల అరెస్ట్

- కిలో ఎండు గంజాయి స్వాధీనం..
- రిమాండ్‌కు తరలింపు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గంజాయి రవాణాదారులు ముగ్గురు పోలీసులకు పట్టుబడ్డారు. వారి నుంచి కిలో ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. భూపాలపల్లి ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి పట్టణంలోని 5ఇంక్లైన్ కమాన్ సమీపంలో వాహనాల తనిఖీ చేపడుతుండగా ఒకే ద్విచక్ర వాహనంపై గణపురం మండలంలోని బొబ్బిలోనిపల్లి గ్రామానికి చెందిన నేరేళ్ల ప్రవీణ్, పట్టణంలోని కష్టకాలనీకి చెందిన మహ్మద్ షాకీర్, జవహర్ నగర్ కాలనీకి చెందిన అటుకాపురం రాకేష్ అనే ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించారన్నారు. దీంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద నిషేధిత కిలో ఎం డు గంజాయి లభ్యమైందన్నారు. అయితే, గత కొంతకాలంగా ఛత్తీసుఘ్కు చెందిన చాందిని అనే వ్యక్తి నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి.. భూపాలపల్లి పరిసర ప్రాంతాల్లో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లుగా ఒప్పుకున్నారన్నారు. ఈ మేరకు వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు వెల్లడించారు. కాగా, ఎవరైనా గంజాయి అమ్మినా, సేవించినా డయల్-100కు గానీ, 8712658110 నెంబర్కు ఫోన్ చేసి వెంటనే సమాచారం అందించాలని సీఐ రాజిరెడ్డి కోరారు.





పోలిస్‌స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ



నవతెలంగాణ-వాజేడు

ములుగు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన గౌస్ ఆలమ్, ఏటూరునాగారం ఏఎస్పీగా బాధ్యతలు తీసుకున్న సంక్రీత్ మొట్ట మొదటిసారిగా ఏజెన్సీ ప్రాంతమైన పేరూరు పోలిస్‌స్టేషన్‌ను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సివిల్, భద్రతా బలగాలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మించిన పోలిస్‌స్టేషన్ బిల్డింగ్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పేరూరు ఎస్సై హరీష్ రుద్ర, సివిల్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.





ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని పోతుగళ్లు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. ఇప్పలపల్లి గ్రామానికి చెందిన దూడపాక రాములు ఎలాంటి అనుమతులు లేకుండా నెంబర్ లేని ట్రాక్టర్ లో అక్రమంగా ఇసుకను తరలిస్తుంటే పోతుగళ్ళ గ్రామంవద్ద పట్టుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు.

ఆస్పత్రి అభివృద్ధి పట్ల చైర్మెన్ నిర్లక్ష్యం తగదు

- జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ ఆస్పత్రి అభివృద్ధి పట్ల స్థానిక ఎమ్మెల్యే, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ నిర్లక్ష్యం చేస్తున్నారని భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనఖీ చేశారు. ఆసుపత్రి వార్డులు, ఎక్స్‌రే రూమ్, ల్యాబ్, నూతనంగా ఏర్పాటు చేసే ఆక్సిజన్ ప్లాంట్ లను పరిశీలించారు. అనంతరం రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న కొందరు ఆస్పత్రిలో మరుగుదొడ్లు లేక రోగులు ఇబ్బం ది పడుతున్నారని చెప్పడంతో అన్ని రకాల సౌకర్యాలు కల్పిం చాలని జెడ్పీ చైర్‌పర్సన్ సూచించారు. తమకు నాలుగు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆస్పత్రి శానిటేషన్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేయడంతో అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేసుకున్నామని, మెడికల్ కళాశాల కూడా సాధించామన్నారు. మంథని నియోజకవర్గంలో తూర్పున ఉన్న 5 మండల మండలాల ప్రజలకు ఎన్నో ఏండ్లుగా అత్యవసర వైద్య సేవలు అంది స్తున్న ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ప్రస్తుతం అధ్వాన స్థితిలో ఉండటం బాధగా ఉందని అన్నారు. ఆసుపత్రిలో సకల సౌకర్యాలు ఉండి ధీనావస్థలో ఉండడానికి చైర్మెన్ హెూదాలో ఉన్న ఎమ్మెల్యే నిర్లక్ష్యమే కారణమని అన్నారు. ఏనాడు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఏర్పాటు చేసి, సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేయలేదని అన్నారు. నాలుగు సంవత్సరాలకు ముందు ఆసుపత్రిలో అడుగు పెడుదామంటే సందు ఉండేది కాదని, ఆసుపత్రికి వచ్చే రోగులతో కిట కిట లాడేదని, ఇప్పుడు చూస్తే డెలివరీ కి ఒక్కరూ కూడా రాలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించాలని పలుమార్లు ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. కలెక్టర్ సహాయ సహకారాలతో డయాలసిస్ సెంటర్ మంజూరు చేయించామని, అనంతరం తామే ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే గొప్పగా చెపుతున్నాడే తప్ప ఏర్పాటు పరిశీలన చేయడం లేదన్నారు. గైనకాలజిస్ట్ లేకపోవడం వల్లనే డెలివరీ కోసం రావడానికి భయపడి జిల్లా కేంద్రానికి వెళుతున్నారని అన్నారు. ఎల్‌డీసీని కూడా అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు. మార్చురీకి ఫ్రీజర్‌ను కొను గోలు చేస్తామని ఎంపీపీ మాట ఇచ్చారని, తమ నిధులతో మరో ఫ్రీజర్ ఏర్పాటు చేస్తామని అన్నారు. డైట్ మెనూ ప్రదర్శన చార్టులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎమ్మెల్యే తో మాట్లాడి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఎంపీపీ రాణిభాయి, సర్పంచ్ శ్రీపతిబాపు, ఉపసర్పంచ్ సల్మాన్‌ఖాన్, పెండ్యాల మమత, ఎంపీటీసీ రెవెల్లి మమత-నాగరాజు, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా ఇన్‌చార్జి కేదారి గీత, మండల యూత్ అధ్యక్షులు అలీం ఖాన్, టౌన్ అధ్యక్షులు కూరతోట రాకేశ్, ఎస్‌సి సెల్ వేమునూరి జక్కయ్య, టౌన్ యూత్ అధ్యక్షులు రెవెల్లి రాజశేఖర్, మండల నాయకులు కుంభం పద్మ, కారెంగుల బాపురావు, ఆన్కరి ప్రకాష్, మెరుగు లక్ష్మణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



దేశంలో మార్పు కోసమే బీఆర్ఎస్...

- మండల అధ్యక్ష కార్యదర్శులు రమేష్ యాదవ్, విజయ్
- సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు శివకుమార్ గుప్తా

నవతెలంగాణ-రఘునాథపల్లి

దేశంలో మార్పు కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ స్థాపించారని, ఏ రాష్ట్రంలో లేనని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని మండల అధ్యక్ష కార్యదర్శులు వారాల రమేష్ యాదవ్, ముసి పట్లవిజయ్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షు లు పోకల శివకుమార్ గుప్తా అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా తెలంగాణ మాదిరిగానే సంక్షేమ పథకాలు అందించనున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోనే ప్రజ లకు మరింత భరోసా కలిగిందని అన్నారు. వాటిని అమలు చేస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ కష్టపడి పనిచేసే నాయకుడు ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బోల్లం మణికంత, నామాల బుచ్చ య్య, మహిళా అధ్యక్షురాలు రమాదేవి, తిపారపు రమ్య, మంజుల, అడ్వకేట్ లోకుట్ల సుజన్ కుమార్, శ్రీనివాస్ మహేందర్ ఎంపీటీసీ లు, సర్పంచులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలి : వ్యకాసా

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని నాచారం గ్రాంతోపాటు అన్ని గ్రామాల్లో నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లను మంజూరు చేయాలని మండల కేంద్రమైన తాడిచెర్ల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండల తహశీల్దార్ శ్రీనివాస్‌కు వ్యకాసా ఆధ్వర్యంలో వినపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు గాజు శ్రీనివాస్, కోడారి అశోక్ మాట్లాడారు ప్రభుత్వం ఇల్లు, ఇంటి స్థలం లేని నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేస్తున్న నేపథ్యంలో మండలంలోని నిరుపేద కుటుంబాలకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. నూనెటి తిరుపతి, కాసాని కుమార స్వామి, ఉప్పల శివ, వడ్డురి రమణ చారి, నరసింహులు పాల్గొన్నారు.



'ఈనెల 8న ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా'

నవతెలంగాణ-ములుగు

ఈ నెల 8న ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వంట కార్మికుల జిల్లా సమితి సమావేశంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన రూ.3000 వేతన హామీ వెంటనే అమ లుచేయాలన్నారు. కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. నిత్యావ సర సరుకుల ధరలు పెరిగినందున మెస్ చార్జీలు సైతం తరగతితో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి రూ.25 అందించాలని, గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంను నిరసస్తూ 8 వతేదీన ధర్నాకు పలుపునిచ్చినట్టు తెలిపారు. వంట కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు సామల రమ, జిల్లా ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి, మాలగాని కమలక్క, ప్రమీల, శోభ, సరోజన, భాగ్య, సమ్మక్క, పర్వీన్, సమ్మక్క, రమణ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దాడి హేయమైన చర్య

- టీయూడబ్ల్యూజె (ఐజేయూ)

నవతెలంగాణ-మల్హర్‌రావు

వార్త రాశాడన్న నెపంతో భువనగిరిలోని మోత్కూరు నవతెలంగాణ రిపోర్టర్ గిరి యాదవ్‌పై దాడి చేయడం హేయమైన చర్య అని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీయూడబ్ల్యూజె(ఐజేయూ) భూపాలపల్లి జిల్లా కోశాధికారి చింతల కుమార్‌యాదవ్, మండల అధ్యక్షుడు ముడుతనపల్లి ప్రభాకర్ తెలిపారు. గురువారం కొయ్యూర్ నాగులమ్మ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ భర్త అనుచరులు విలేకరి ఇంటి మీదకు వచ్చి దాడి చేయడం అమానుషమన్నారు. విలేకరిని కొట్టి, భార్య తల్లి పట్ల అనుచితంగా ప్రవర్తించడం హేయమైన చర్య అన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిందితులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే న్యాయ పోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శనిగల లక్ష్మన్, ఉపాధ్యక్షుడు బుర్ర సుధాకర్, కోశాధికారి ఉట్నూరి శ్రావణ్, కార్యదర్శి రాగం కుమార్, చొప్పరి రాజు, కార్తీక్ రావు, వినయ్ పాల్గొన్నారు.



ఉద్యమాల గడ్డ... భూపాలపల్లి అడ్డా...

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

ఉద్యమాల గడ్డ భూపాలపల్లి అడ్డా అని కేసులకు భయపడేది లేదని, భూములను వదులుకోమని, అధైర్య పడొద్దు ఆందోళన చెందవద్దని, పేదల అండ గా ఎర్రజెండా ఉంటుందని, పట్టాలు అందే వరకు పోరాటం ఆగదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువు సర్వే నంబర్ 280, 283, 284, 285లో సుమారు 24 ఎకరాల శిఖం భూమిలో 8 రోజులుగా పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో గుడిసెలు వేశారు. సుమారు 1500 పైగా గుడ సెలు వెలిశాయి. శుక్రవారం ఏర్పాటు చేసిన గుడిసె వాసుల సమావేశానికి బందు సాయిలు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం గెలిచి ఎనిమిది సంవత్స రాలు కావస్తున్నా ఇప్పటివరకు భూపాలపల్లి నియోజ కవర్గంలో ఏ ఒక్క పేదవారికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని అన్నారు. జీవో 58 ద్వారా పేదలకు భూములు ఇచ్చి రూ.5లక్షలు ఇంటి నిర్మాణం కోసం ఇస్తానని హామీ ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడం లేదని మరో మార్గం లేక భూ పోరాటం నిర్వహించి పేదలు గుడిసెలు వేసుకున్నారని తెలిపారు. స్థలం మనకు దక్కే వరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీ, రాజీవ్ నగర్, శాంతినగర్, సుభాష్ కాలనీలలో 25 సంవత్సరాల క్రితం గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేద ప్రజలకు వారికి కరెంటు, రోడ్లు మంచినీరు ఇచ్చేంతవరకు వారికి అండగా సీపీఐ(ఎం) నిలిచిందన్నారు. బూర్జువ పార్టీలు మాయమాటలతో గెలిచిన తర్వాత ప్రజా సమస్యలను విస్మరిస్తున్నాయన ఆరోపించారు. జీఓ 58 ప్రకారం 120 గజాల్లోపు ఉన్న ఇండ్ల స్థలాలను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని సూచించారు. పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలిచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాలను తీవ్రతం చేస్తామని హెచ్చరిం చారు. 9న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ధర్నా చేపడతామన్నారు. గుడిసె వాసులందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కంపేటి రాజన్న, చెన్నూరి రమేష్, పొలం రాజేందర్, దమేర కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు డబ్బా రాజన్న, అతుకురి శ్రీకాంత్, పొలం చిన్న రాజేందర్ , సకినాల మల్లయ్య , గుర్రం దేవందర్ పార్టీ నాయకులు బొడ్డు కిషోర్ ,బొడ్డు స్మరన్ , రిత్విక్ ,విజయ్ ,మహేందర్, సంపత్, రాజు పాటు గుడిసె వాసులు పాల్గొన్నారు.

6న రేవంత్‌రెడ్డి హత్ సే హత్ పాదయాత్ర

- కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ములుగు

ఈ నెల 6న రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర స్ఫూర్తితో సమ్మక్క సారలమ్మ సాక్షిగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తలపెట్టిన హత్ సే హత్ పాదయాత్ర ములుగు నియోజక వర్గం లోని తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతల నుండి ప్రారంభమవుతుందని వజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు, కార్యకర్తలు నాయకులకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ములుగు మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా అధ్యక్షతన నిర్వహిం చిన ములుగు, వెంకటాపూర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏక కాలంలో 2లక్షల రైతు రుణమాఫీ, పం డించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామ న్నారు. ధరణి పోర్టల్ రద్దు చేస్తాం, పోడు భూము లకు పట్టాలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుం టుందని అన్నారు. కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు రేవంత్ రెడ్డి పాద యాత్రకు శ్రీకారం చుట్టామన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రవళి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టిపిసిసి సభ్యులు మల్లాడి రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి,ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి పాల్గొన్నారు.





గోవిందరావుపేట : టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపడుతున్న హత్ సే హత్ జోడో యాత్రను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే సీతక్క ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో దొరల పాలనకు చరమగీతం పాడి, తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని కాపాడడానికి, హత్ సే హత్ జోడో యాత్ర చేపడుతున్నామన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో రాష్ట్రాన్ని దోచుకుతింటున్నారని, తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. టీపీసీసీ అధికార ప్రతినిధి కూచన రవళి రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ పటేల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం నాయక్, సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ఎస్‌సిసెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కుర్సం కన్నయ్య, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సారయ్య, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుగొండ పూర్ణ, , పాలడుగు వెంకటకృష్ణ, సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



తాడ్వాయి : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హత్ సే హత్ జోడో పాదయాత్ర ఫిబ్రవరి 6 నుండి మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల సన్నిధి నుండి ప్రారంభం అవుతుందని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పోలీస్ సంపత్ గౌడ్, మాజీ జెడ్పిటిసి బొల్లు విజయ దేవేందర్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సర్పంచ్ సునీల్ దొర అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ పాదయాత్ర రెండు నెలలపాటు జరుగుతుందని తెలిపారు. రేవంత్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ అధిష్టానం, కాంగ్రెస్ పార్టీ జాతీయ నేతలు పాల్గొని పాదయాత్ర ప్రారంభి స్తారని తెలిపారు. అదే రోజు సాయంత్రం పస్రా లో భారీ బహిరంగ సభ ఉంటుందని, అనం తరం పాదయాత్ర మొదలవుతుందని అన్నారు. పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, పిఎసిఎస్ డైరెక్టర్లు యానాల సిద్ది రెడ్డి, రంగరబోయిన జగన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు, మాజీ సర్పంచ్‌లు బెజ్జూరి శ్రీనివాస్, నరసయ్య, పాల్గొన్నారు.



సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : ఎస్సై అభినవ్

నవతెలంగాణ-గణపురం

వీధి వీధికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసు కోవాలని ఎస్ఐ అభినవ్ సూచించారు. శుక్రవారం మండలంలోని గొల్లపల్లి గ్రామపం చాయతీ కార్యాలయంలో సర్పంచ్ తోట మానస శ్రీనివాస్. ఆధ్వర్యంలో సిసి కెమెరాలపై అవ గాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా ఎస్సై హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో నేరాలు నియం త్రించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉప యోగపడతాయన్నారు. దీనికి గ్రామస్తులు సహకరించాలన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. గ్రామ స్తులు ఊరికి వెళ్లేటప్పుడు పక్క వారికి సమా చారం ఇవ్వాలన్నారు. అవసరమైతే పోలీసులకు కూడా సమాచారం ఇవ్వాలని విలువైన బంగా రం నగదు ఇంట్లో పెట్టి బయటికి వెళ్ళకూడ దన్నారు. త్వరలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. పంచాయతీ కార్యదర్శి ముకేర. గౌతమి. తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పలిమెల మండలం దమ్మూరు గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మావోయిస్టులు గ్రామాల్లో సంచరిస్తు న్నారన్న సమాచారం మేరకు సోదాలు చేసి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అభి వృద్ధి నిరోధకులైన మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామంలో గంజాయి, గుట్కా, సారా వంటివి విక్రయించొద్దన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి విక్రయాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహాదే వపూర్ సీఐ టీ కిరణ్, పలిమల ఎస్సై అరుణ్, ఎస్సై భవానితో పాటు పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.



నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ను రాష్ట్ర గ్రామీణ అభివద్ధి,పంచాయతీ రాజ్,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నేడు ప్రారంభించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ తెలిపారు. మొదటగా ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ చేసి గంగదేవి గుడి నిర్మాణ పనులను, కంఠమహేశ్వరస్వామి ప్రహరీ, రామాలయం ప్రహరీ ప్రారంభ పనులను, షేక్ బందగీ స్మారక భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు.

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ ఎస్సీసెల్ మండలాధ్యక్షులు మాచర్ల బాబు మాట్లాడారు. నేడు కామారెడ్డిగూడెం స్టేజీ వద్ద అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ మంత్రి చేతుల మీదుగా చేయనున్నట్లు తెలిపారు. మండల ప్రజలు, నాయకులు భారీగా తరలి రావాలని పి లుపునిచ్చారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు పానుగంటి గిరి, జేరిపోతుల సాయిలు,మేడ సోమనర్సయ్య,గడ్డం రాజు,చింత సోమయ్య, కూతాటి నర్సింహా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంను కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

కలెక్టరేట్ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు నిల్వ ఉంచిన గోదాంను శుక్రవారం కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధికారులతో కలిసి తనిఖీ చేశారు. నెలవారి సాధారణ తనిఖీల్లో భాగంగా గోదాంలో సీసీ కెమెరాలు, లైటింగ్ తదితర అంశాలను తనిఖీ చేశారు. రక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాస్, జనగామ తహసిల్దార్ రవీందర్ ఉన్నారు.



వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

- వైద్య శిబిరంలో ఆర్డీవో మధుమోహన్

నవతెలంగాణ-జనగామ

రోజురోజుకు కొత్త వ్యాధులు వ్యాపిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జనగామ ఆర్డీవో మధుమోహన్ ప్రజలకు సూచించారు. సీపీఐ (ఎం) జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏసీరెడ్డినగర్ డబల్ బెడ్ రూమ్ కాలనీలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎల్లంల రోడ్డు ఎసి రెడ్డి నగర్ డబల్ బెడ్ రూమ్ కాలనీలో సీపీఐ(ఎం) జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్‌వీఎం హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సీఐ ఏ శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఆర్డీఓ పాల్గొని ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆర్డీవో మాట్లాడారు. కరోనా లాంటి వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వేలకు వేలు పెట్టి ప్రైవేట్ వైద్యాన్ని చేయించుకోలేక ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఇలాంటి సందర్భంలో మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్వీఎం ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరాలు మరింత విస్తృతపర్చాలని కోరారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని వైద్య రంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఇర్రి అహల్య, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, డాక్టర్లు, పట్టణ కమిటీ సభ్యులు పల్లెర్ల లలిత, బాల్నె వెంకట మల్లయ్య, కళ్యాణం లింగం నాయకులు తూడి దేవదానం, బూడిది అంజమ్మ శాఖ కార్యదర్శులు చీర రజిత కొండ వరలక్ష్మి, వడ్డేపల్లి బ్లెస్సింగ్ టన్ తదితరులు పాల్గొన్నారు.



పీఎస్‌బీ ఎరువులతో అధిక లాభాలు

- జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్

నవతెలంగాణ-గణపురం

పిఎస్‌బి ఎరువుల వాడరంతో డీఏపీ ఆదా చేసుకోవచ్చని, తద్వారా అధక లాభాలు వస్తాయని జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయభాస్కర్. అన్నారు. శుక్రవారం మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో వరి పంటలను సంద ర్శించి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. యాసంగిలో పాస్ఫరస్ సొల్యు లైజింగ్ బ్యాక్టీరియా, దఫ దఫాలుగా ఎరువుల వాడకం, ఉపయోగాల గురించి వివరించారు. జింకు పోషక లోపాలను గుర్తించి జింక్ సల్ఫేట్‌ను పిచికారీ చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ రాయితీలు కూడా ఉంటాయని తెలిపారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐలయ్య, ఏఈఓ ప్రణయ్, ధర్మరావుపేట సర్పంచ్ పోతుల ఆగమ్మ, రైతులు పాల్గొన్నారు.

వెదజల్లే సాగు పద్ధతితో లాభాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



వెదజల్లే సాగు పద్ధతిలో రైతులకు లాభాలు వస్తాయని మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలం లోని కొయ్యూరు గ్రామంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడారు. మండలంలో దాదాపు 2 వేల ఏకరాలలో వెదజల్లే పద్ధతి ద్వారా సాగు చేసారని తెలిపారు. నారు మడికి రూ.2 వేలకు పైగా ఖర్చవుతుందన్నారు. వరినాటు కోసం కూలీలకు ఎకరానికి రూ.5వేల నుంచి రూ. 6వేలు ఖర్చు అవుతుందని, వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయడానికి ఎకరాకు 8 నుండి 10 కిలోల విత్తనం మాత్రమే అవసరమవుతుందన్నారు. కూలీల ఖర్చు అసలే ఉండదన్నారు. ఒక వ్యక్తి రోజుకి మూడెకరాల వరకు విత్తనం వేసుకోవచ్చని, రైతు కుటుంబమే విత్తనం వేసుకోవచ్చన్నారు. దీంతో ఎకరాకు రూ. 6వేల నుంచి రూ. 8వేల వరకు ఖర్చు మిగులుతుందన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి మనీష, అనుష, శిరీష, రైతులు పాల్గొన్నారు.

నర్సరీని జెడ్పీసీఈఓ పరిశీలన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని శుక్రవారం జెడ్పీ సీఈవో, మండల ప్రత్యేక అధికారి రఘువరన్, ఎంపీడీవో శంకర్ నాయక్, ఏపీఓ రమేష్ పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం నీళ్లు పట్టించాలని ఆదేశించారు. వారి వెంట గ్రామ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి : యూబీఐ

నవతెలంగాణ-మహదేవపూర్

యూబీఐ బ్యాంకు ద్వారా రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని యూబీఐ చీఫ్ జనరల్ మేనేజర్ సురేష్ చంద్ర కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతన బ్రాంచ్ కార్యాల యం ప్రారంభోత్సవం అనంతరం ఆయన మాట్లాడారు. తమ బ్యాంకు ద్వారా అన్ని రకాల రుణాలు ఇస్తున్నట్టు తెలిపారు. అనంతరం మహిళా గ్రూపులకు రూ. కోటి50లక్షల రుణాల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణి బాయ్ మాట్లాడుతూ.. బ్యాంకుల్లో మధ్యవరులు, బ్రోకర్ వ్యవస్థ నడు స్తుందని పేర్కొన్నారు. రైతు నాయకులు వామన్‌రావు మాట్లాడుతూ... బ్యాంకు వద్దనే కాకుండా మరో చోట గ్రామంలో ఏటీఎం ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులందరికీ సకాలంలో రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్ఎం సత్యం, పలుగుల జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్ పలిమల ఎంపీపీ బుచ్చమ్మ, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, బ్యాంకు మేనేజర్ పరమేష్, ప్రజా ప్రతినిధులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

బోయినపల్లిని కలిసిన టీజీవో ప్రతినిధులు



నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్‌ని శుక్రవారం టీజీవో ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి టీజీవో డైరీని బహుకరించారు.అలాగే సహకార శాఖ డైరీని హనుమకొండ డిసిఓ నాగేశ్వర్ రావు బహుకరించారు. వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధికి ఉద్యోగుల సహకారం ,పనితీరు అభినందనీయమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్‌కుమార్, రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు హసనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


టీఎల్‌ఎంతో విద్యాబోధన చేయాలి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఉపాధ్యాయులు విధిగా టీఎల్‌ఎంను ఉపయోగించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేరీతిలో బోధన చేయాలని జిల్లా సెక్టోరియల్ అధికారి ఎం.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు ప్రాథమికస్థాయి స్కూల్‌కాంప్లెక్స్ సమావేశం ఎల్కతుర్తి జెడ్పీహెచ్‌ఎస్‌లో శుక్రవారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు యం. విజయలక్ష్మి అధ్యర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు బోధించిన మోడల్ పాఠ్యంశాన్ని పరిశీలించి వారి సజనాత్మక థకృథాన్ని అభినందించారు. ఈ సమావేశంలో మండలంలోని పలువురు ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటివెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ చెన్నం మధు అన్నారు. ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆదేశాల మేరకు 6వ డివిజన్ లోని కిషన్ పుర గురుద్వార్ లో కార్పొరేటర్ కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల కంటిఆరోగ్యం కోసం వందరోజుల పాటు కంటివెలుగు శిబిరాలను నిర్వహిస్తామని స్పష్టం చేశారు.ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ,ఆశ వర్కర్లు, డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి సుమన్‌గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బజ్జూరి అజయ్‌కుమార్, రాము, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సహాయం



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆటో డ్రైవర్ కుటుంబానికి శుక్రవారం బీజేపీ నాయకులు బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. వరంగల్ వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్‌నగర్ కాలనీకి చెందిన ఎస్‌కె.కలీం ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకునేవారు. ఇటీ వల కలీం మృతి చెందగా కుటుంబం పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్న బీజేపీ వరంగల్ జిల్లాఉపాధ్యక్షురాలు పిట్ట సరస్వతి, ఇంటలెక్చువల్ సెల్ జిల్లా కో కన్వీనర్ కాశెట్టి చందు పటేల్ శుక్రవారం కలిమ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ వంతు సహాయంగా బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.

మంచినీటి ట్యాంకుకు పొంచిఉన్న ముప్పు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని హట్యా తండా గ్రామపంచాయతి శివారు పల్లెప్రకృతివనం మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ దగ్గర గల పక్కకు అనుకోని ఉన్న ఎస్సారెస్పీ కెనాల్ కి భారీగా గండిపడి నీరు ఉదతంగా ప్రవహిస్తుండడంతో వాటర్‌ట్యాంకి కూలిపోయే ప్రమాదం వుందని స్థానికులు శుక్రవారం విలేకరులకు తెలిపారు.దీని మూలంగా మరింత నష్టం జరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికా రులకు సమాచారం అధించి వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరారు. గత రెండు నెలలక్రితం తూతూ మాత్రంగా పరిశీలించి మట్టితో కట్టివదిలి పెట్టారని వారు ఆరోపించారు.


భారత్ బచావో సదస్సును జయప్రదం చేయాలి



నవతెలంగాణ-శాయంపేట

కేంద్ర ప్రభుత్వ పాసిస్టు విధానాలను నిరసిస్తూ జరిగే భారత్ బచావో సదస్సులో ప్రజలు, ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ సాహితి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ కోగీల చంద్రమౌళి పిలుపునిచ్చారు. మండలంలోని గోవిందాపూర్ సమీపంలోని దర్గావద్ద శుక్రవారం భారత్ బచావో సదస్సును విజయవంతం చేయాలని ముద్రించిన కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని కొనసాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందన్నారు. భారత్ బచావో సదస్సు ఈనెల 5వ తేదీన హనుమకొండ లోని అంబేద్కర్ భవన్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సును ప్రజాస్వామ్య, లౌకికవాదులు, రాజ్యాంగ పరిరక్షకులు, బుద్దిస్టులు, అంబేద్కర్ వాదులు,దళిత గర్జన,ఆదివాసి సంఘాల అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంద ప్రభాకర్, కోగిల రాజయ్య, మం ద సదానందం, కోర్నేలు, కుమారస్వామి, కిషన్ పాల్గొన్నారు.

వాహనాదారునిపై చీటింగ్ కేసు నమోదు



నవతెలంగాణ-కాశిబుగ్గ

ద్విచక్ర వాహనానికి తప్పుడు నంబర్ ప్లేట్ పెట్టుకుని తిరుగుతున్న వాహనాదారునిపై ఇంతేజర్ గంజ్ పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదు చేశారు. వరంగల్ ట్రాఫిక్ సీఐ బాబూలాల్ తెలిపిన వివరాల ప్రకారం కాశిబుగ్గ చౌరస్తాలో శుక్రవారం ట్రాఫిక్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా గీసుగొండ మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన పుచ్చ కుమారస్వామి అనే వ్యక్తి ఉద్దేశపూర్వకంగా తన ద్విచక్ర వాహనానికి ఎపీ36 ఎం 4005 నంబర్‌కి బదులుగా ఎపీ36ఎం 1005గా మార్చి తిరగడాన్ని ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. వెంటనే కుమారస్వామిపై సెక్షన్ 420 కింద కేసునమోదు చేసినట్లు సిఐ తెలిపారు. వాహనాల తనిఖీలో ట్రాఫిక్ ఎస్ఐ డేవిడ్, కానిస్టేబుల్స్ భాస్కర్‌రెడ్డి, అజయ్, ఆసిఫ్‌లు పాల్గొన్నారు.

నిరుపేద దళితులకు బోర్లు మంజూరు చేయాలి



నవతెలంగాణ-శాయంపేట

దళిత నిరుపేద రైతులకు బోర్లు మంజూరి చేయాలని సాంఘిక సంక్షేమ వసతి గృహ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు రమేష్ మంత్రిని వేడుకున్నారు. హైదరాబాదులోని మినిస్టర్స్‌క్వార్టర్‌లో శుక్రవారం సాంఘిక సంక్షేమ, మైనార్టీ శా ఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను సాంఘిక సంక్షేమ ఉద్యోగ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అందించి పుష్పగుచ్ఛం అందించారు. దళిత నిరుపే ద రైతులకు బోర్లు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం ఎస్సీ కార్పొరే షన్ ఎండి పి.కరుణాకర్‌ను కలిసి విన్నవించుకున్నారు. దీనికి స్పందించిన ఎండి తమవంతు బోర్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

దళిత రైతులకు బోర్లు మంజూరు చేస్తామని హామీఇచ్చిన మంత్రి ఈశ్వర్, ఎండి కరుణాకర్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడ్వైజర్ బీరెల్లి రజనీ కుమార్, మస్కిక శ్యామ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యువజన పార్లమెంట్‌కు వాగ్దేవి విద్యార్థిని



నవతెలంగాణ-సంగెం

బొల్లికుంటవాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో బీ టెక్ మొదటి సంవత్సరం చదువుతున్న జాతీయ సేవ పథకం (ఎన్ఎస్ఎస్) వాలంటీర్ కందికోండ సాహితీ రాష్ట్ర యువజన పార్లమెంటుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రకాష్ తెలిపారు. కేంద్ర క్రీడల యువజన వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ యువజన పార్ల మెంట్ ఉపన్యాస పోటీలో పాల్గొని, ప్రతిభ కనబరిచినందుకుగాను రాష్ట్ర యువజన పార్లమెంట్ కు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సాహితీని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాష్,డీన్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ శశిధర్, అధ్యాపకులు డాక్టర్ కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారి డా మహ్మద్ ఆజమ్‌లు అభినదించారు.

'ఉపాధిహామీ'కి భారీ కోతలు విధించడం దుర్మార్గం

వ్యకాస రాష్ట్ర అధ్యక్షుడు జీ.నాగయ్య



నవతెలంగాణ-నర్సంపేట

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి, సంక్షేమ రంగానికి భారీగాకోతలు విధించడం దుర్మార్గమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీ. నాగయ్య అన్నారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో ఈదునూరి వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన వ్యకాస జిల్లా కమిటీ సమావేశంలో నాగయ్య ముఖ్య అతిథిగా మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా పేదలకు వ్యతిరేకమైందన్నారు. 2023 బడ్జెట్ సామాన్య ప్రజల పాలిట శాపంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలపై బీజేపీకి ఎంతటి కక్షపూరితమో మరో మారు తెలియజెప్పిందన్నారు. కిందటి బడ్జెట్‌లో ఉపాధి హామీకి రూ.89వేల కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో రూ. 60వేల కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. 40శాతం నిధులను కోత విధించడంతో దేశంలోని 15 కోట్ల కుటుంబాల జీవన ప్రమాణాలపై తీవ్రప్రభావం చూపు తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 55లక్షల జాబ్‌కార్డులు కలిగిన కూలీలకు ఉపాధి లేకుండా చేసిందన్నారు. రాబోయే రోజుల్లో ఉపాధి పనులు దొరక్క పొట్ట కూటి కోసం పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్లే ప్రమాదం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మరో వైపు సంక్షేమ రంగానికి పూర్తిగా కోతలు విధించి పేదలకు ఆహార భద్రత లేకుండా లేకుండా చేసిందని తెలిపారు. ఆహార భద్రతచట్టం ప్రకారం ప్రతి ఒక్కరికి నిత్యవసర సరుకులను పంపిణీ చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేన్నారు. గతఏడాది బడ్జెట్‌లో రూ.2, 88,194 లక్షల కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో రూ.1,77, 350 కోట్లు మాత్రమే కేటాయించి తీరని అన్యాయం చేసిందన్నారు. రైతులకు ఇవ్వాల్సిన ఇన్‌ఫుడ్ సబ్సిడీ రూ.2,68,321 కోట్లు కేటాయించగా ఈ బడ్జెడ్‌లో రూ.ఒక లక్ష 75 వేలకు కోట్లకు కుదించేసిందన్నారు.

రైతు,కూలీల సంక్షేమం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఏ పాటి చిత్తశుద్ధి రుజువు చేసిందని విమర్శించారు. రోజంటికీ ఉపాధి రంగం కుదేలవుతున్న తరణంలో బడ్జెట్‌లో కేటాయింపులు చేసి ఆదుకోవాల్సిన కేంద్రం కోత విధుస్తూ కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. బడా సంపన్నులకు మాత్రం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి మరింత సంపన్నులుగా చేసేందకు తీవ్ర ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టారు. మోడీ ప్రభుత్వంలో పేద, సామాన్యుల జీవనం దినదిన గండంగా మారగా కార్పొరేట్ శక్తుల ఆస్తులు రెట్టింపు స్థాయిలో పెరిగేలా తోడ్పడిందన్నారు. మరో వైపు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కొరవడిపోతుందన్నారు. యేడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల్లో ఓట్లను కొల్లగొట్టి యువతకు తీరని ద్రోహం చేసిందని దుయ్యబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాబోయే రోజుల్లో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు చేపట్టనుందని తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 15వ తేదీ నుండి 18వ తేదీ వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని హౌరా నగరంలో నిర్వహించనున్న సంఘం అఖిల భారత మహాసభలు నిర్వహిస్తుందన్నారు. ఈ మహా సభల్లో దేశంలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామన్నారు. మహా సభలను వ్యవసాయ కార్మికులు జయప్రదం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య జిల్లా అధ్యక్షులు నమ్మిండ్ల స్వామి, చింతమల్ల రంగయ్య, బోళ్ల సాంబయ్య, మొగులూరు శారద, ఇస్లావత్ రవి, పుచ్చకాయల నరసింహారెడ్డి, బసికే మొగిలి, గుగులోతు బిక్షపతి, కవిత, ఐలయ్య, శివ పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతను మోసం చేసిన బీజేపీ ప్రభుత్వం

డీవైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

దేశంలోని నిరుద్యోగ యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బీజేపీ రెండు కోట్ల ఉద్యోగాల కల్పన భూటకమే అని భారత ప్రజాతంత్రయువజన సమైక్య హనుమకొండ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి విమర్శించారు. శుక్రవారం హనుమకొండ రాంనగర్‌లోని సుందరయ్య భవన్‌లో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్బంగా భారత ప్రజాతంత్ర యువజన సమైక్య హన్మకొండ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ చివరి బడ్జెట్‌లో నిరుద్యోగ యువతకు అసలు ప్రాధాన్యత లేదని, నిరుద్యోగం, ధరల పెరుగుదల, వ్యవసాయ సంక్షోభం అనేకం ఉన్నాయ నారు. మొత్తం బడ్జెట్ ప్రసంగంలో నిరుద్యోగం అనే పదాన్ని ఒక్కసారి కూడా ప్రస్తావించలేదని, గతంలో ప్రభుత్వం చేసిన నెరవేర్చని వాగ్దానాల రికార్డును పరిశీలిస్తే అలాంటి హామీలు ఖాళీ ప్రకటనలు మాత్రమే అని, దేశంలోని యువత ఎదుర్కొంటున్న సమస్యలపై దష్టి సారించకుండా బడ్జెట్ ద్వారా ఏమి ప్రకటించబడలేదని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతుంద అన్నారు ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరించాలని, యువత డిమాండ్ చేస్తున్న ప్రభుత్వం విరుద్ధంగావ్యవహరిస్తోందని, తెలిపారు.దేశంలోని విద్యార్థులకు నాణ్యమైన సార్వత్రిక విద్యను అందించాలి అని గత సంవత్సరాల్లో, విద్యపై బడ్జెట్ కేటాయింపులు ఆశించిన దానికంటే తక్కువగానే ఉన్నాయ న్నారు.సామాన్య ప్రజల ప్రాథమిక సమస్యలైన నిరుద్యోగం,ధరల పెరుగుదల, గురించి ప్రస్తావనలేదని, పేదలను మరింత పేదలుగా మార్చే కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రశ్నించాలని డివైఎఫ్ఐ యువతకు పిలుపునిస్తుందని బడ్జెట్ లో నిరుద్యోగ యువతకు అసలు ప్రాధాన్యత లేదని,క్రీడలఅభివృద్ధికి,స్కిల్ డెవలప్‌మెంట్‌కి నిధులు కేటాయించక పోవడం దారుణమని, బీజేపీ హామీ ఇచ్చిన ఏటా రెండు కోట్ల ఉద్యోగాల కల్పన భూటకమే అని వచ్చే ఎన్నికలలో నిరుద్యోగ యువత బీజేపీని గద్దె దించడం ఖాయమని హెచ్చరించారు.

ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ ఉపాధ్యక్షులు మంద సుచందర్, సుమలత, జిల్లా సహాయ కార్యదర్శులు మంద సురేష్ వల్లేపు లక్ష్మణ్, చిట్యాల విజయ్ కుమార్, ఓర్సు చిరంజీవి, కమిటీ సభ్యులు కుర్ర హర్ష మాటూరి సతీష్, నాగరాజు, రాజు, జంపయ్య, అశోక్, లు పాల్గొన్నారు.

ఎర్రజెండాతోనే నిరుపేదల సమస్యలు పరిష్కారం

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు



నవతెలంగాణ-శాయంపేట

పేదలు ఉన్నచోటే ఎర్రజెండా రెపరెపలాడుతుందని, ఎర్ర జెండాతోనే నిరుపేదల కష్టాలు నెరవేరుతాయని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూశివారులోని సర్వే నెంబర్ 633 ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న ప్రదేశంలో ఏర్పాటుచేసిన సీపీఐ పార్టీ జెండాను ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లులేని పేదలందరూ ప్రభుత్వ భూమిలో సిపిఐ ఆధ్వర్యం లోగుడిసెలు వేసుకున్నారని వారందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలన్నారు. నిరుపేదలు గుడిసెలు వేసుకొని 30 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. సీఎం కేసీఆర్ నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి,కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుప్రజలకు ఇచ్చిన హామీలను అమ లు చేయకుండా ప్రజల నోట్లో మట్టికొడుతున్నారని విమర్శించారు. పేదలకు పంచడానికి భూమి ఉండదని, భూ కబ్జాదారులు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని పట్టాలు చేయించుకోవడానికి భూములు ఉంటాయా అని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం కేటాయించి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడితే ముందుండి ఉద్యమిస్తామన్నారు. బేషరతుగా ప్రభుత్వం ఇండ్లుమంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భార త కమ్యూనిస్టు పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇప్పటికే 10వేల మందికి గుడిసెలు ఉండడానికి ఇండ్లస్థలాలు ఇప్పించిందని, వారి అభివృద్ధి, శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, మహబూబాబాద్ కార్యదర్శి విజయసారథి, మండల నాయకులు బత్తిని సదానందం, అనుకారి అశోక్, అరికిల్ల దేవయ్య అనిల్ కుమార్, సంతోష్, రాజుగౌడ్, రాజేందర్, అశోక్, సదానందం, మారేపల్లి క్రాంతికుమార్, మనోజ్, బుజ్జన్న, చింతల భాస్కర్, దామర కొండ కొమురయ్య, సుమన్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏసీడీ పేరుతో వినియోగదారులపై అదనపు భారం

ఉపసంహరించాలని బీఎల్‌ఎఫ్ డిమాండ్ - విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రజలపై విద్యుత్ శాఖ విద్యుత్ బిల్లులో ఏసీడీ పేరుతో అదనపు భారం మోపుతోందని, తక్షణమే ఎసిడి చార్జీలను ఉపసంహరించుకోవాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్ నీల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం బిఎల్‌ఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ప్రజలపై విద్యుత్తు ఎసిడి చార్జీలు ఏప్రిల్ నుండి యూనిట్‌కు 30 పైసల నుంచి ఆపై ప్రతి నెలనెలా పెంచుటకు విద్యుత్తు డిస్కంలకు విచ్చలవిడిగా అనుమతులు ఇవ్వటాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్తు అందజేస్తామని ఉదరకొట్టి, దేశంలో అధికారంలోకివస్తే ఉచితవిద్యుత్ అందించేందుకు బీఆర్‌ఎస్ కృషి చేస్తుందని చెబుతూ, ఆచరణలో మాత్రం వివిధ రకాల పేరుతో చార్జీల భారాన్ని మోపడం సిగ్గుచేటనీ అన్నారు. 2015నుంచి డిస్కౌంట్ లో ఉన్న లోటు రూ.16,110 కోట్లభారం వేయుటకు ఇస్తున్న అనుమతులను ఈఆర్సీ వెనుకకు తీసుకునే విధంగా రాష్ట ప్రభుత్వం చర్యలు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌ఎఫ్ నాయకులు పరికరాల భూమయ్య, కూసం బుచ్చయ్య,చిలుకల రాజన్న, చిలకల కొమరయ్య, గాజు కొమురయ్య, గాదం సమ్మయ్య, చిలుకల మల్లయ్య, రవి, సదయ్య పాల్గొన్నారు.

కాశిబుగ్గ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వేసిన విద్యుత్ చార్జీల భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఎంసీపీఐ(యు) వరంగల్ నగర కార్యదర్శి గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం ఎంసిపిఐ(యు) ప్రతినిధి బందం కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయంలో డిఈ మల్లికార్జున్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా నాగార్జున మాట్లాడుతూ దేశంలో నిరంతరం విద్యుత్తు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ అని గొప్పగా చెబుతున్న బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ చార్జీల భారాన్ని మోపుతూ గత టిడిపి ప్రభుత్వ మాదిరిగా తెలంగాణలో పాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు.

ఇప్పటికే పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, పన్నుల వసూలతో ఇబ్బంది పడుతున్న ప్రజలపై విద్యుత్ చార్జీలు పెంచడం ప్రజా వ్యతిరేక చర్య అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ప్రజలు తిరుగుబాటు చేయకముందే రాష్ట్ర ప్రభుత్వం ఏసిడి చార్జీలను ఉపసంహరించుకోవాలని కోరారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వం ఇలాంటి విద్యుత్ చార్జీల పెంపు ఆలోచన చేస్తే పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమీకరణ చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంసిపిఐ (యు) నాయకులు సుంచు జగదీశ్వర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

రూ.10లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం



నవతెలంగాణ-నర్సంపేట

రామవరం గ్రామంలోని రంగంపల్లి బీసీ కాలనీలో సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. శుక్రవారం సర్పంచ్ కొడారి రవి ఆధ్వర్యంలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎంపీపీ మోతె కలమ్మ పద్మనాథరెడ్డి, జెడ్పీటీసీ కోమండ్ల జయమ్మ జైపాల్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు నామాల సత్యనారాయణ ప్రారంభించారు. గ్రామాల్లో మౌళిక సౌకర్యాలు మెరుగు పర్చాడానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేకంగా అధిక మొత్తాదులో నిధులను మంజూరు చేయించారని తెలిపారు.నిధులను కేటాయించినందుకు ఎమ్మెల్యేకు సర్పంచ్ రవి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉల్లేరావు రజిత, ఉపసర్పంచ్ విమల శంకర్, పంచాయతీ కార్యదర్శి నీలం వీరేష్ కుమార్, వార్డు సభ్యులు వడ్లకొండకిషన్, ఈరెల్లి లింగయ్య, నాసు రరేష్, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షులు జినుకల విజేందర్, ఆర్ఎస్ఎస్ కమిటీ సభ్యులు రాజిరెడ్డి, రాజేందర్, జూల కోటేశ్వర్, ఆవుల సంపత్, కోఆప్షన్ సభ్యులు ఆవుల విజయ, నసు సారంగం, గోనె చిన్న సాంబయ్య, గోనె విమల, గోపినాథ్, సమ్మయ్యలు పాల్గొన్నారు.

భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-నర్సంపేట

ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేపటి తహసిల్దార్ రాంమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మండంలోని రాజుపేట శివారులోని 184/1 పీతిని కుంట చెరువు శిఖంలో ప్రభుత్వ భూమిని కొంత మంది అక్రమంగా ఆక్రమించుకొని చదును చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని ప్రయత్నం చేయగా రెవెన్యూ అధికారులు సందర్శించి ప్రభుత్వ భూమిగా బోర్డును పాతారని గుర్తు చేశారు. అదే భూమిలో ప్రహరి గోడ నిర్మాణం చేసి నిమ్మతోటను సాగు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ భూములను రక్షించే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మియాపురం గోవర్ధన్, అయితే యాకూబ్, పాలక కవిత, గ ద్దం నాగరాజు, స్వామి, పిట్టసోములు,మమత,శైలజ, మంజుల, అశోక్ పాల్గొన్నారు.

యాసంగి సాగుకు సరిపడా నీరందించాలి

ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు



నవతెలంగాణ-ఖానాపురం

పాకాల ఆయకట్టు రైతులకు యాసింగి పంటకు గాను సరిపడే నీరు అందించాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా మండల కేంద్రం లోని పాకాల సరస్సు నీటిమట్టాన్ని ఆయన ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ చరిత్రలోనే ఎన్నడూలేని విధంగా, గత పాలకులు చేయని సాహసాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సాహసం చేసి గోదారి జలాలను పాకాలకు తరలించారని అన్నారు. మండే ఎండాకాలంలో పచ్చని పైరుకు సరిపడ నీరు అందించాలని ఉద్దేశంతో రైతుమోములో ఆనందం కోసం ప్రత్యేకంగా ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులను, రైతులను సమన్వయంచేస్తూ పూర్తి సాగుకు సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రైతుల శ్రేయస్సు కోసం నిరంతరం పాకాల నీటిమట్టంను పరిశీలిస్తూ పాకాల సరస్సులోకి గోదావరి జలాల తరలింపును నిత్యం అధికారులతో కలిసి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. పాకాల నీటిమట్టం ప్రస్తుతం 20.6పీట్ల నీరు సరస్సులో ఉన్నట్లు ఇవి పూర్తిసాగు వరకు సాగడం కోసం గోదావరి జలాల తరలింపు కార్యక్రమం నిరంతర ప్రక్రియగా సాగాలని ఇరిగేషన్ అధికారులను చరవాణి ద్వారా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమఉపేందర్ రెడ్డి,దాసరి రమేష్, బుసఅశోక్, గొర్రెరవి, గంగాపురం రాజు, గోవిందు రవిలు పాల్గొన్నారు.

రైతాంగాన్ని దివాళించే బడ్జెట్

నవతెలంగాణ-పర్వతగిరి

కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ దేశీయ వ్యవసాయాన్ని దివాలా తీస్నే విధంగా ఉందని ఆధునిక వ్యవసాయం పేరుతో కార్పొరేట్ కట్టబెట్టే విధంగా చర్యలు చేపట్టినట్లు అర్థమవుతుందని అఖిలభారత రైతు సమైక్య జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై స్పందిస్తూ మొత్తం బడ్జెట్ 45 లక్షల కోట్లు ఉంటే దేశానికి వెన్నుముక అయినా వ్యవసాయ రంగంకు కేవలం రూ.125 కోట్ల మాత్రమే కేటాయించడం దారుణం అన్నారు. నూటికి డెబ్బై శాతం మంది వ్యవసాయరంగంపై ఆధారపడి జీవిస్తున్నప్పటికీ కనీసం 30శాతం కూడా నిధులు కేటాయించక పోవడం విడ్డూరంగా ఉందని వ్యవసాయ రంగాన్ని ఆధునీకరిస్తామని చెప్తూ కార్పొరేట్‌శక్తులకు రాయితీలు సబ్సిడీలో మాఫీ కల్పిస్తూ అసలు వ్యవసాయం చేసే రంగానికి మాత్రం గిట్టుబాటు ధరలు, రుణ మాఫీ ప్రస్తావన లేకపోవడం రైతులపైఉన్న విపక్షత కనబడుతుందని విమర్శించారు.

మారుమూల ప్రాంతాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

నవతెలంగాణ-ఖానాపురం

మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపి నిధులు మంజూరుచేస్తుందని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని చిలకమ్మతండా పరిధిలో ఉన్న మారుమూల తండా పర్శనాయక్ తండాలో రూ.20 లక్షలతో సీసీరోడ్ల నిర్మాణ పనులను ఎంపీపీ ప్రారంభిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహకారంతో ఖానాపురం మండలాన్ని అభివద్ధి పథంలో ముందుకు సాగుతుందని, మండల అభివద్ధికై కావలసిన నిధులు ఎమ్మెల్యే మంజూరు చేస్తున్నారని తెలిపారు. గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రతి గ్రామంలో సిసి రోడ్లు ఉండాలనే ఆకాంక్షతో రూ.20 లక్షల సిసి రోడ్లు మంజూరు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బానోత్ వెంకన్న,ఉప సర్పంచ్ వీరన్న, క్లస్టర్ ఇంచార్జ్ రామ సహాయం ఉపేందర్ రెడ్డి,బిఆర్‌ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్,మండల నాయకులు బుస అశోక్,గొర్రె రవి, గంగాపురం రాజు వార్డు సభ్యులు ధరావత్ శంకర్, లకవత్ శ్రీను,స్థానిక నాయకులు పర్శానాయక్, దేవేందర్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.


తొలిమెట్టును విజయవంతం చేయాలి




నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రంలో కాంప్లెక్స్ ప్రాథమిక ఉపాధ్యాయుల సమావేశము ను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక శ్రీహర్షుడు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించడం జరిగిం ది. ఈ కాంప్లెక్స్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎఫ్ఎల్ఎన్ నోడల్‌ఆఫీసర్ డాక్టర్ తాళ్లపల్లిరమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ తరగతి గది బోధనలో తగిన టిఎల్ఎం వాడాలని, పీరియడ్ ప్లాన్లు రాస్తు విద్యార్థులందరికీ అన్ని సామర్థ్యాలు వచ్చేలా కృషి చేయాలని కోరారు. తొలిమెట్టును విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ గొట్టిముకుల శ్రీనివాస్ రెడ్డి,రిసోర్స్ పర్సన్స్ చుంచుకాల లింగారావు, మాచవరం మధుకర్,ఇంజమూరి వేణుగోపాల స్వామి, నరసింహాచార్యులు, మేకల జయేందర్ రెడ్డి, సిఆర్పి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రం బయ్యారం నుండి కోటగడ్డకు బీటీ రోడ్డు మంజూరు చేయడంతో శుక్రవారం కోటగడ్డ గ్రామస్తులు సీఎం కేసీఆర్, మంత్రి సత్యవతి రాథోడ్ చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్, జిల్లా జెడ్పీ చైర్మన్ బిందునాయక్‌లకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూతం వెంకన్న, ఉప సర్పంచ్ రోజా, తెల్లం సీతారాములు, గోగినేని సుబ్బారావు, నల్లబెల్లి శ్రీనివాస్, తాటిపాముల రవీందర్, కటకం వీరభద్రం, యాప లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న పొంగులేటి



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని నామలపాడు గ్రామంలోని సమ్మక్క సారక్క వనదేవతలను శుక్రవారం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీచైర్మన్ కోరం కనకయ్యలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మినీ మేడారం వేడుకలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంజా కిరణ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండలంలోని ఎర్రబెల్లిగూడెంకు చెందిన గాదే వెంకటమ్మకి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేసినట్లు ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సతీమణి సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మీ చేతుల మీద అందించినట్లు ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభు త్వం కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తూ పేదల కుటుంబాల్లో వెలుగు నింపుతుందన్నారు గత ప్రభుత్వాలు అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు నియోజకవర్గంలో ఎవరికి ఆపద వచ్చినా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అండగా ఉండి ప్రతి ఒక్క కుటుంబాన్ని కాపాడుకునేందుకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి గూడెం పిఎసిఎస్ చైర్మన్ పొనుగోటి దేవేందర్ రావు బి ఆర్ఎస్ యూత్ డివిజన్ కార్యదర్శి వంగాల ఈశ్వర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలో గల ప్రగతి పబ్లిక్ స్కూల్ లో ఘనంగా విద్యార్థుల ఉపాధ్యాయు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారని ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు గొట్టిముక్కుల ఆదిరెడ్డి తెలిపారు మండల కేంద్రంలోని ప్రగతి పబ్లిక్ స్కూల్లో శుక్రవారం ఒకరోజు విద్యార్థుల ఉపాధ్యాయులుగా అయ్యి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు ఈ సందర్భంగా డీఈవోగా వెన్నం రోహిత్ రెడ్డి ఎంఈఓగా, గుండ్లపల్లి ఊహిత ప్రధానోపాధ్యాయురాలుగా జి. చైతన్య ఉపాధ్యాయులుగా దినేష్ వర్షిత్ సందీప్ కార్తీక్ అంజలి సంగీత మహాలక్ష్మి గా ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు అని అన్నారు ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులు మాట్లాడుతూ గురువు అంటే చాలా కష్టతరమైందని పిల్లలకు పాఠాలు బోధించడం ఎంతో ఓపిక ఉండాలని చాలా కష్టపడి చెప్పాల్సి వచ్చిందని అన్నారు అన్ని వత్తుల కెల్లా ఉపాధ్యాయ వత్తి గొప్పదని అర్థమైంది అని చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వనిత అనిత ఉష సుమతి లావణ్య స్వాతి సుమలత పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పెద్దవంగర

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గంట్లకుంట సర్పంచ్ చింతల భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పిస్తామని అన్నారు. వంద రోజులు పని కల్పిస్తూ, గరిష్ట స్థాయిలో కూలీలకు డబ్బులు చెల్లించేలా ఫీల్డ్ అసిస్టెంట్ ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ చింతల ఎల్లమ్మ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

అంధత్వ నివారణ ధ్యేయంగా కంటి వెలుగు



నవతెలంగాణ-మరిపెడ

అంధత్వ నివారణ ధ్యేయం గా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు నాయక్ అన్నా రు. శుక్రవారం మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీపీ అరుణ రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలందరూ అంధత్వం నుండి విముక్తి చేయాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం ఎంతో గొప్పదని అన్నారు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించే ఈ వైద్య సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఎంపీడీవో కే లోతు ధన్ సింగ్, ఏపీఎం రాములు,స్థానిక ఎంపీటీసీ సభ్యులు రంజిత చిరంజీవి,గ్రామ ముఖ్య నాయకులు మరియు వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



నవతెలంగాణ-పెద్దవంగర

ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్కే రియాజ్ పాషా శుక్రవారం తెలిపారు. తిరుమలగిరి మండలానికి చెందిన రెడ్డమల్ల ప్రభాకర్, గిలకత్తుల కిరణ్ తమ ట్రాక్టర్ల ద్వారా ఎలాంటి అనుమతులు లేకుండా తెల్లవారుజామున పోచంపల్లికి ఇసుకను తరలిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు చేసి ట్రాక్టర్లను పట్టుకున్నామన్నారు. కేసు నమోదు చేసి, బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇకపై ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వ్యాపారస్తులు లైసెన్స్ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్



నవతెలంగాణ-తొర్రూరు

వ్యాపారస్తులు తమ తమ దుకాణా లైసెన్స్ ఫీజులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. శుక్రవారం తొర్రూర్‌లో ఉన్నటువంటి దుకాణదారులు తమ లైసెన్స్ ఫీజులను మీ సేవ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని లేనియెడల దుకాణాలను సీజ్ చేయబడతాయని అన్నారు. టీచర్స్ కాలనీలోని బజాజ్ షోరూం కోరారు. అనంతరం కంటేపాలెం రోడ్డులోని హౌస్ పర్మిషన్ సందర్శించడం జరిగింది. ఆన్లైన్లో పర్మిషన్ తీసుకున్న తర్వాతనే నిర్మాణం చేపట్టాలని, ఫ్రంట్ సైడ్ 1.5 మీటర్స్ సెట్‌బ్యాక్, చుట్టూ కూడా వన్ మీటర్ వదిలిపెట్టి నిర్మాణం చేసుకోవాలన్నారు. సింగిల్‌యూస్ ప్లాస్టిక్‌ను ప్రతి ఒక్కరూ నిషేధించాలని, అటవీ మంత్రిత్వ శాఖ ఉత్తర్ల ప్రకారం 120 మైక్రాన్స్ కన్నా తక్కువ మందం గల ప్లాస్టిక్ కవర్లు అనగా సందర్శించి లైసెన్స్ ఆన్లైన్లో నమోదు చేసు కొనని యెడల 25 రెట్లు జరిమానా విధించబడు తుందని తెలిపారు. తమ లైసెన్సులను రెన్యువల్ విషయంలో ఏమైనా సమస్యలు ఉన్నచో మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని ప్లాస్టిక్ ఇయర్‌బర్డ్స్,. ప్లాస్టిక్ జెండాలు. ప్లాస్టిక్ క్యాండీ స్టిక్స్. ప్లాస్టిక్ థర్మాకోల్. ప్లాస్టిక్ స్పూన్లు , ప్లాస్టిక్ ప్లేట్స్‌గ్లాసులు. ప్లాస్టిక్ స్ట్రాలు. ప్రజలు వుడెన్ ఇయర్ బర్డ్స్, క్లాత్ జెండాలు, ఫ్యాబ్రిక్ బ్యానర్లు, పేపర్ స్వీట్ బాక్స్ లు వినియోగించాలని అన్నారు. ఇవి ఎవరైనా నిల్వచేసిన, ఎగుమతి, దిగుమతి చేసిన రూపాయలు వెయ్యి నుండి 25 వేల రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని అన్నారు. ప్లాస్టిక్ మీద మున్సిపాలిటీ నుండి టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని ఎవరైతే ప్లాస్టిక్ వినియోగిస్తున్నారో వారి షాపులకు జరిమానా విధించి వారి షాపును సీజ్ చేయబడుతుందని కమిషనర్ కుమార్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు, జూనియర్ అసిస్టెంట్ శ్రావణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవేందర్, బిల్‌కలెక్టర్ వెంకట్రామనరసయ్య, మహేం దర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత రంగ కార్మికులందరికీ ఇళ్లు ఇవ్వాలి : సీఐటీయూ



నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ రాష్ట్ర ప్రజా సంఘాల ఐక్య పోరాట వేక పిలుపులో భాగంగా మండల మరిపెడ కేంద్రంలోని తహశీల్దార్ ఆఫీస్ ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కు పలు డిమాం డ్లతో కూడిన వినతి పత్రాన్ని శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కో కన్వీనర్ కాగిత రాంబాబు మాట్లా డుతూ ఎన్నికల ముందు ఇల్లులేని వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని, ఇళ్ల స్థలం ఉండి ఇల్లుకట్టుకోలేని స్తోమత లేనివారందరికీ ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇస్తామని చెప్పి 8 ఏళ్లు దాటినా కూడా ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని అన్నారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత ఇచ్చిన హామీ లను తుంగలో తొక్కి ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ఉపాధి లేక కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర సరుకులపై అధిక ధరలు పెంచి పేద ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన నిత్యవసర ధరలు తగ్గించాలన్నారు. ఉపాధిహామీతోనైనా కార్మికులకు పని దొరుకు తుందంటే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో కోతవిధించడం బాధాకరమని ,ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు .ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, మల్సూర్, బొడ్డు వెంకన్న, గంజి శ్రీను, బానోత్ వీరన్న, వాసు, వెంకన్న సుంకరి వెంకన్న, శ్రీ రాములు, సైదులు, జాంమూర్తిలు పాల్గొన్నారు.

ఆదివాసీ గ్రామాన్ని ఖాళీ చేయించే హక్కు ఎవరికి లేదు



నవతెలంగాణ-కొత్తగూడ

గూడూరు మండలం మట్టెవాడ గ్రామ పంచాయతీలోని దొరవారి తిమ్మాపురం గ్రామాన్ని ఖాళీ చేయాలని ఫారెస్టు, రెవెన్యూ అధికారులు వత్తిడి చేయటం అమానుషమని వందేళ్లుగా అక్కడ జీవిస్తున్న వారిని వెళ్ళగొట్టే హక్కు ఎవరికీ లేదని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మా ట్లాడుతూ దొరవారి తిమ్మాపురం గ్రామానికి రహదారి సౌకర్యంతో సహా ఎలాంటి కనీస సౌకర్యాలు లేవని,75 ఏళ్ళ స్వాతంత్ర్య పాలనలో కనీస అభివద్ధికి నోచుకోని ఆదివాసీ గ్రామంగా మిగిలిందని అన్నారు. ఆదివాసీల రక్షణకు,అభివద్ధికి వున్న రాజ్యాంగ రక్షణలను,చట్టాలను తుంగలో తొక్కి వారికి నిలువ నీడ లేకుండా చేయటానికి చేసే కుట్రలను విడనాడాలని ప్రభుత్వాన్ని , అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ కుట్రలపై ఆదివాసీ ప్రజాప్రతినిధులు మౌనం వీడాలని అన్నారు. ఇప్పటికైనా తిమ్మాపురం గ్రామానికి కనీస సౌకర్యాలు కల్పి0చి ఆగ్రామాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బలవంతంగా ఖాళీ చేయించడానికి ప్రయత్నం చేస్తే ప్రతిఘటిస్తామన్నారు. మనుషుల బాగోగులను పట్టించుకోని మన ప్రభుత్వాలు అడవి జంతువులరక్షణ గురించి ఆలోచించటం విడ్డూరంగా ఉందన్నారు.

టైగర్‌జోన్ పేరుతో ఆదివాసీలను బజారున పడేసే దుర్మార్గపు చర్యలను ప్రజలంతా ఖండించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బూర్క వెంకటయ్య,పిఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆగబోయిన నర్సక్క,మాజీ ఎంపీటీసీ వజ్జ సమ్మక్క,ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి యుగంధర్, మాజీ ఎంపీటీసీ గజ్జి సోమయ్య,పార్టీ నాయకులు పిట్టల దేవేందర్, గట్టి సురేందర్, కల్తీ వెంకన్న , జిట్టబోయిన రామచంద్రు, ఈసం నాగేశ్వర్‌రావు, నాయకులు పూర్ణ చందర్,పసునూటి రాజమల్లు,గొగ్గెల రాంబాబు, ఈసం జగ్గారావు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోడు సాగు భూములకు పట్టాలు వెంటనే ఇవ్వాలి



నవతెలంగాణ-బయ్యారం

పోడు సాగుభూములన్నింటికీ ప్రభుత్వం పట్టాలు వెంటనే ఇవ్వాలని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని వేజెళ్ల సైదులురావు భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండ రాజన్న అధ్యక్షతన ఆదివాసీ అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ జాయింట్ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అడవులు ఆ ప్రాంతాల్లోని భూగర్భ వనరులు కార్పొరేట్లకు ధారాదత్తం చేయటానికి ఆదివాసీలు, ఇతర అటవీ నివాసులను గెంటి వేయడానికి కేంద్రంలోని మోడీ సర్కార్, అటవీ సంరక్షణ నియమాలు 2022 పేరిట 2022 జూన్ 28న అప్రకటిత యుద్ధాన్ని ప్రకటించిందన్నారు. జనవరి 31 నుండిజరిగిన పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో తన మందబలంతో ఆమోదించబోతున్నదని తెలిపారు. నూతన సవరణ నియమాలు అటవీ హక్కుల చట్టం 2006 దాని నియమాలు ఆదివాసుల హక్కులకు సంబంధించిన పీసా, తదితర చట్టాలను ఉల్లంఘిస్తాయన్నారు. వీటి అమలను ఆపమని కోరుతూ జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ది 2022 సెప్టెంబర్ 26న కేంద్ర ప్రభుత్వానికి వివరంగా ఒక లేఖ రాసిందని, కమిషన్ లేవనెత్తిన ఉల్లంఘనలకు జవాబు కేంద్రం ఇవ్వకుండా దాటవేసి కార్పొరేట్ అనుకూల సవరణలు సమర్థిస్తుందన్నారు.

ఆదివాసులు తదితర అటవీ నివాసుల సుదీర్ఘ కాల పోరాటాల ఫలితంగా శతాబ్దాలుగా జరిగిన చారిత్రక అన్యాయాన్ని సవరిస్తూ అటవీ హక్కుల చట్టం 2006 వచ్చిందని చెప్పారు. ఈ చట్టం వచ్చిన దగ్గర నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా మోడీ ప్రభుత్వం చట్టాలను తుంగలో తొక్కి ఆదివాసులు, తదితర అటవీనివాసులు గత నాలుగు, మూడు దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ తమ జీవితాలను కొనసాగిస్తున్న వారిని భూముల నుండి గ్రామాల నుండి గెంటి వేయడం అన్యాయమని అన్నారు. కార్పొరేట్ సంస్థలలాభాల కోసం ఆదివాసీల హక్కులు కాలరాసే నూతన అటవీ సంరక్షణ నియమాలను వ్యతిరేకిస్తూ మండల, జిల్లా కేంద్రాలలో జరుగు ధర్నాలను, నిరసనర్యాలీలను జయప్రదం చేయాలని ఆదివాసులను అటవీ నివాసులను కోరారు. రాష్ట్రంలో పోడు సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని అటవీ సంరక్షణ నియమాలు 2022ను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, అటవీసంరక్షణ నియమాలు 2002 ఉపసంహరించాలని కేంద్ర, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ జాయింట్ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బిల్లకంటి సూర్యం, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సైదులు తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి సైన్యాన్ని గెలిపించడమే ఎజెండాగా పనిచేస్తాం



నవతెలంగాణ-గార్ల

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గ స్థానాలలో పొంగు లేటి సైన్యాన్ని గెలిపించడమే ఎజెండాగా పని చేస్తామని ఖమ్మం మాజీ ఎంపి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ లు శుక్రవారం విస్తతంగా పర్యటించారు.మర్రిగూడెం సమీపంలో ఉన్న శ్రీ వేట వేంకటేశ్వరస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పిక్షితండాకు చెందిన భూక్య రమేష్ అనేఆర్మీ జవాన్ ఇటీవల ప్రమాదంలో మరణించగా రమేష్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.రాజు తండాకు చెందిన రాందాస్ కుమారుడు వివాహం ఇటీవల జరగగా నూతన దంపతులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందించారు.మూడ్ తండా కు చెందిన జె. రాజు ఇటీవల మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.సరిహద్దు తండాలో అనారోగ్యంతో బాధపడుతున్న వద్దురాలు ను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మర్రిగూడెం గ్రామంలో భూక్య కాంతారావు ఇంట్లో ఏర్పాటు చేసిన తేనెటీ విందు లో పాల్గొని ఆతిథ్యం స్వీకరించారు. అనంతరం మండల కేంద్రం లోని నెహ్రూ సెంటర్ లో ఏర్పాటు చేసిన పొంగులేటి, కోరంకనకయ్యల క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తాను ఏ పార్టీ లో చేరుతానో త్వరలోనే ప్రకటిస్తానని ప్రస్తుతం జెండాలు ఏదైనా ఎజెండా మాత్రం పది నియోజకవర్గ వర్గాల్లో తన అనుచరులను గెలిపించడమే ఎజెండాగా పనిచేస్తామని స్పష్టంచేశారు. అందుకు ప్రజాప్రతి నిధులు, అనుచరులు,అభిమానులు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు.

ఈ పర్యటనలో జడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, మూడ్‌శివాజీ చౌహాన్, గుండా వెంకటరెడ్డి, భూక్య నాగేశ్వరరావు, యాకూబ్ పాష, ఎ.వెంకటేశ్వర్లు, బి.రవి, బి.రాంసింగ్,వీరేందర్,బి.అశోక్,శ్రీనివాసరెడ్డి,పి.నారాయణ తదితరులు ఉన్నారు.

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ

ఎన్నికలు ఎప్పుడు జరిగిన ములుగు నియోజకవర్గంలో పార్టీ గెలుపే లక్ష్యంగా బీజేపీ కార్యకర్తలు పని చెయ్యాలని బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు వాసం మునిందర్ అధ్యక్షతన బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతు గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివద్ధి పనులు జరుగుతున్నాయని, గ్రామ పంచాయతీ లకు కేంద్ర ప్రభుత్వం నిధులు తప్ప, రాష్ట్ర ప్రస్తుతం నిధులు ఇవ్వడం లేదని అన్నారు. అనేక మంది సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ విస్తరక్ శ్రీనివాస్ చారి, బోడ నవీన్‌నాయక్, భూపతి తిరుపతి, రాకేష్ రెడ్డి, రాకేష్‌యాదవ్, యాదగిరి, మురళి, తోటకూరి మధు, వజ్జ రవి,కొట్టె శ్రీను, తుపాకుల పరుశురామ్, బంగారి సుభద్ర, భూపతి శ్యామల,రావొజీ, సిరబోయిన యాకయ్య, పిన్నింటి రవీందర్, బానోత్ హరిలాల్ వాసం పాపయ్య, పెనుక రామయ్య, బీజ్జ నాగయ్య, వాసం కొమ్మలూ,ఈసం రామస్వామి, జాడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్‌రావు



నవతెలంగాణ-పెద్దవంగర

పట్టుదల, ప్రణాళికతో చదివి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పదవ తరగతి విద్యార్థులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను అందజేశారు. అనంతరం ఎస్ఓ గంగారపు స్రవంతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి, 100శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి, మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. పరీక్షలంటే భయాన్ని వీడి, విజయమే లక్ష్యంగా విద్యార్థులు చదవాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు పునాది పదవ తరగతి అని, ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. యువత కోసం ప్రత్యేకంగా ఉచిత శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తూ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల కన్వీనర్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు శ్రీరాం సుధీర్, బొమ్మకల్ సర్పంచ్ కేతిరెడ్డి దీపిక, ఉపసర్పంచ్ శ్రీరాం రాము, ఎర్రబెల్లి ట్రస్ట్ కోఆర్డినేటర్ పంజా కల్పన, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మానుకోట ప్రజలు సుభిక్షంగా ఉండాలి

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

మానుకోట ప్రజలు సు భిక్షంగా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే భానోత్‌శంకర్‌నాయక్ ఆకాంక్షించారు.మహబూబాబాద్ పట్టణంలో చేపట్టిన బొడ్రాయి పునప్రతిష్టాపన కార్యక్రమంలో మూడవరోజు చేపట్టిన ప్రత్యేక పూజయజ్ఞం యాగం కుంకుమ పూజ బొడ్రాయి జలాభిషేకం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సీతామహాలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. ఉదయం బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేసి యాగం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వందమందిమహిళలు కుంకుమ పూజనిర్వహించారు అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి బొడ్రాయికి పోతరాజుకు జలాభిషేకం ప్రారంభించారు. ఈనెల 5న ఉదయం 4.49గంటలకు ప్రతిష్ట చేయనున్నారు రాఘవేంద్రలతో తమ ఆడబిడ్డలతో నీళ్ల తీసుకుని జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులుచైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మార్నేని వెంకన్న, పరకాల శ్రీనివాస్‌రెడ్డి, మాలనాగేశ్వరరావు, మారనేని రఘు దంపతులు, ఎడ్ల రమేష్, ఎడ్ల వేణుమాధవ్, అనుమాల వెంకటేశ్వర్లులు పాల్గొన్నారు.

నవీన్‌మిట్టల్‌ను కొనసాగించాలి



నవతెలంగాణ-గార్ల

తెలంగాణ ఇంటర్ బోర్డు కార్యదర్శిగా, ఇంటర్ విద్య కమిషనర్‌గా నవీన్ మిట్టల్‌ను కొనసాగించాలని కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ కోరారు. ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి, తెలం గాణ ఇంటర్మీడియట్ గెజిటెడ్ లెక్చర్స్ అసోసియేషన్, తెలంగాణ ఇంటర్ విద్య గెజిటెడ్ అధ్యాపకుల సంఘం, తెలంగాణ ప్రభుత్వ కళాశాలకాంట్రాక్ట్ లెక్చర్స్ అసోసియేషన్ 475, రాష్ట్ర సంఘాల రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒప్పంద అధ్యాపకులు, అతిథ్యాపకు లతో కలిసి శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.గోవిందరావుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మానుకోట కాంట్రాక్ట్ లెక్చరర్స్ జిల్లా కా ర్యదర్శి వేముల రవీందర్, రాష్ట్ర నాయకులు బానోత్ జోగ్య నాయక్, తోట నాగేశ్వ రరావు, గొడుగు సోమన్న, రాంబాబు, డాక్టర్ శ్రీనివాస్, ఎ.ప్రసాద్‌రావు, జి.సుజాత, పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని శ్రీరాజ్య తండ గ్రామపంచాయతీకి చెందిన జటోతు శంకర్ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధువులను మహబూబాద్ ఎంఎల్ఏ బానోతు శంకర్ నాయక్ ఆశీర్వదించారు. శుక్రవారం నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందించారు. ఈ వివాహ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు నాలమస సోమయ్య, ఎంపీటీసి ఆమని మంగ్యానాయక్, శ్రీరామగిరి పీఏసీఎస్ వైస్ చైర్మన్ బానోత్ భోజనం నాయక్ సర్పంచ్ లు బోల్లేపెల్లి శ్రీనివాస్ జాటోత్ రాధిక రమేష్, జాటోత్ అరుణ రాంసింగ్ గారు రైతు కోఆర్డినేటర్ బత్తుల లక్ష్మీ నారాయణ బీఆర్ఎస్ నాయకులు జంపాల శ్రీకాంత్ వాంకుడోత్ బాలు గుండేపాక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో భవన నిర్మాణ కార్మికుడు మృతి

నివాళులర్పించిన సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ-గార్ల

ఆనారోగ్యంతో బాధపడుతూ మండల కేంద్రంలోని అంజనేయస్వామి ఆలయం బజార్‌కు చెందిన భవననిర్మాణ కార్మికుడు కుంట ఉపేందర్(30) శుక్రవారం మృతి చెందారు. ఉపేందర్ మృతదేహంపై సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపేందర్ చిన్న తనం నుండే సుతారి మేస్త్రీ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని నిరుపేద కుటుంబానికి చెం దిన ఉపేందర్ కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని, పిల్లలు చదువు బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపేందర్‌కు భార్య, ముగ్గురు పిల్లలుఉన్నారు.నివాళులు అర్పించిన వారిలో నాయకులు గోవింద్ మేస్త్రి, వెంకన్న మేస్త్రి, జడ శ్రీను మేస్త్రి,మౌలానా మేస్త్రి, వీరయ్యమేస్త్రి, ఎల్లయ్య, సత్యం, యాదగిరి, నరసింహరావు, నాగరాజు, బిక్షన్, రవీం దర్, లల్లూ, వెంకన్న, కార్మికులు తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడు పిడుగు రాముడు సోదరుడు అయినా పిడుగు ఉపేందర్ ఇటీవల మరణించడంతో ఆ కుటుం బాన్ని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా యూత్ అధ్యక్షుడు రమేష్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. బాధిత కుటుంబాన్ని రంగాలుగా ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. పరామర్శించినవారిలో మాజీ సర్పంచ్ పెరుమాండ్ల మల్లేశం, సాయి, సుధాకర్, శ్రీనివాస్, రాము, మునేష్, సుధీర్ తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన అంగన్‌వాడీ టీచర్లు



నవతెలంగాణ-సుబేదారి

హన్మకొండ జిల్లా టీ ఎస్ జీ వోస్ తెలంగాణ అంగన్వాడీ టిచర్స్ ,హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు సరస్వతీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సిక్త పట్నాయక్‌ను శుక్రవారం కలెక్టరేట్ లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మనోహర, శ్రీలత కనుకలక్ష్మీ, అరుణ, ప్రతిభ,హేమలత, పావని, మమత, పౌజియ, మంజుల, రుద్ర, విజయ, లక్ష్మీ, గౌతమి, రోజారాణి, కల్పనదేవిలు పాల్గొన్నారు.

జీపీ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా ఉప్పలయ్య



నవతెలంగాణ-రాయపర్తి

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని మైలారం గ్రామ పంచాయతీ కారోబర్ గుడెల్లి ఉప్పలయ్య మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య శుక్రవారం తెలిపారు. రాయపర్తి మండలానికి చెందిన తాటికాయల పద్మ కోశాధికారిగా, కందికట్ల సురేష్ ప్రచార కార్యదర్శిగా, గారె ఉపేందర్ జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఉప్పలయ్య మాట్లాడుతూ యూనియన్ బలోపేతం కోసం కష్టపడుతానన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను అని పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేస్తానిని వ్యాఖ్యానించారు. ఎన్నికకు సహకరించిన యూనియన్ నాయకులకు, సభ్యులకు కతజ్ఞతలు తెలిపారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మట్టెవాడ

కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 32వ డివిజన్ మహిళా కమ్యూనిటీ హాల్ సెంటర్లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాణి ఆధ్వర్యంలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రజలు తమ ఆధార్‌కార్డుతో వచ్చి క్యూ పద్ధతిలో ఉచితంగా కంటి వెలుగు పరీక్షలు చేయించుకొని కంటి సమస్య ఉన్నట్లయితే కంటిఅద్దాలు స్వీకరించగలరని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలని ఆపరేషన్ అవసరం ఉన్నవారికి కంటి ఆపరేషన్లు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ నర్సయ్య, రామా రాజేష్ ఖన్నా, డేటా ఎంట్రీ ఆపరేటర్ శ్రీలేఖ, ఆశ కార్యకర్తలు రాజేశ్వరి, సులోచన, శోభ, అర్బీలు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నిట్ పూర్వ విద్యార్థుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కాజీపేట

జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ పూర్వ విద్యార్థుల సంఘం చాప్టర్ సభ్యులు శుక్రవారం వరంగల్ నగర పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం 2023 నూతన సంవత్సర క్యాలెండర్ను ఏవీ రంగనాథ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం చాప్టర్ ఆఫీస్ బేరర్స్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ కే ఆనంద్ కిషోర్, కోశాధికారి ప్రొఫెసర్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మునిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం కమీషనర్ ఛాంబర్‌లో తెలంగాణ బహుజన మున్సిప ల్ ఉద్యోగ కార్మిక సంఘం -2023 సంవత్సరం క్యాలెండర్‌ను బల్దియా కమీషనర్ ప్రావీణ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అనిసుర్ రషీద్, టిబిఎంయు కేఎస్ అధ్యక్షులు రాణా సాగర్,ప్రధాన కార్యదర్శి ఎర్ర అరుణ్, యూజీన్, ప్రదీప్, నవీన్, బాచు, అనిల్, కోర్నెల్, పున్నం చందర్, రమేష్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీఎంఎంయూ రాష్ట్ర కార్యదర్శిగా రఫీక్

నవతెలంగాణ-మట్టెవాడ

హిమాయత్ నగర్ సత్యనారాయణ రెడ్డి భవన్లో గత నెలలో జరిగిన తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ నాలుగవ రాష్ట్ర మహాసభలలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో సార్జెంటుగా పనిచేస్తున్న ఎండి రఫీక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన ఆయనకు ఎంజీఎం బ్రాంచ్ ఉద్యోగులు శుక్రవారం పుష్ప గుచ్చం యిచ్చి ఘన స్వాగతం పలికారు. ఏఐటీయూసీ అనుబంధంగా ఉన్న తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన ఆయన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు గ కషి చేస్తు యూనియన్‌కు పేరు తీసుకొస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం హాస్పిటల్ బ్రాంచ్ ట్రెజరర్ డి.రాజు, ఎస్.సారంగపాణి, ఏ రమేష్, రాజేంద్రప్రసాద్, మల్లేశం కుమారస్వామి, మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.

అగ్రంపహాడ్ మినీ మేడారంకు పోటెత్తిన భక్తులు



నవతెలంగాణ-ఆత్మకూర్

హన్మకొండ జిల్లా ఆత్మకూర్ మండలం అగ్రంపహాడ్ మినీ మేడారం జాతరలో భాగంగా మూడవరోజు శుక్రవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు ఎండా భక్తి భావంతో తల్లుల గద్దెలను చూసి పులకించి పోయి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు.

జాతర ప్రాంగణంలో పర్యవేక్షించిన సీఐ తౌటం గణేష్..

సీఐ గణేష్ కుమార్ జాతర ప్రాంగణంలో భక్తులకు సరిపడ పోలీస్ సిబ్బందిని కేటాయించి ఎలాంటి అవంచనియ సంఘటనలు జరగకుండా జాతర మొత్తం కలియతిరిగి ఎప్పటికప్పుడు శాంతిభద్రతలు పర్యవేక్షిస్తు భక్తుల సౌకర్యాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. జాతర ముగిసే వరకు భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి అధికారులు ఇక్కడే ఉండి జాతర విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రంపహాడ్ సర్పంచ్ మాదాసి అన్నపూర్ణ రాజు పోలీస్ సిబ్బంది,పూజారులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని గోపాలపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ, ఏరువాక కేంద్రం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ కు చెందిన శాస్త్రవేత్తలు పలు పంటలను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, వ్యవసాయ సహాయ సంచాలకులు, కే దామోదర్ రెడ్డి , ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు నరసయ్య, అనిల్ కుమార్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.రాజ్‌కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి, మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

బడ్జెట్‌లో విద్యారంగాన్ని విస్మరిస్తే అసెంబ్లీ ముట్టడిస్తాం

పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో కెసిఆర్ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో 30 శాతం నిధులు కేటాయించాలని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు డిమాండ్ చేశారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యారంగ అభివృద్ధికి, యూనివర్సిటీల బలోపేతానికి సరిపడా నిధులను బడ్జెట్‌లో కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఫ్లేకార్డ్స్ తో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతఎనిమిదేళ్లగా విద్యారంగానికి బడ్జెట్లో నిధులుతగ్గిస్తూ వస్తుందని దీంతో ప్రభుత్వ విద్యా సంస్థలు, విశ్వవిద్యా లయాల అభివృద్ధి సంక్షోభంలో కూరుకుపోయి కుంటు పడుతున్నవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కొఠారి కమిషన్ విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో 10శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని సూచిస్తే, నేటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా విస్మరించడం చాలా దుర్మార్గమని అన్నారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని పూర్తిగా వ్యాపారమయంగా మార్చివేసిన ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలను అడ్డుకోకుండా, వాటిపై చర్యలు తీసుకోకుండా వారు చేసే ఫీజుల దోపిడీకి ప్రభుత్వాలు వత్తాసు పలకడం సిగ్గుచేటని అన్నారు.

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న పీజీ విద్యార్థులకు నెలకు రూ.3వేలు, పీహెచ్ డీ చేస్తున్న పరిశోధక విద్యార్థులకు నెలకు రూ.10వేల చొప్పున స్కాలర్ షిప్‌ప్రతినెలా అందించాలని, యూనివర్సిటీ విద్యార్థులందరికీ ఉచితమెస్ సౌకర్యం కల్పించాలని, ఎస్ఎఫ్‌సి కోర్సులన్నింటినీ రెగ్యులరైజ్ చేసి, ఎస్ఎఫ్‌సి విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని, యూనివర్సిటీ విద్యార్థులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను సత్వరమే భర్తీ చేయాలని, టెక్నికల్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు అందరికీ ఉచితంగా ల్యాప్ టాప్ లు అందించాలని, యూనివర్సిటీ హాస్టల్స్ లోని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో నేటి నుండి జరుగుతున్న రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలను అడ్డుకునేందుకు "అసెంబ్లీ ముట్టడి" కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు కాకతీయ యూనివర్సిటీ నాయకులు ప్రవీణ్, పవన్, గణేష్, భరత్ చంద్ర, శ్రీకాంత్, రమేష్ ,అరుణ్, లక్ష్మణ్, నందు,పవన్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను నమ్మితే రాష్ట్రాన్ని అమ్మేస్తాడు : వైఎస్ షర్మిలా





నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో మరోసారి కేసీఆర్‌ను నమ్మి మళ్ళీ గెలిపిస్తే రాష్ట్రాన్ని పూర్తిగా అమ్మేస్తాడని వైయస్‌ఆర్‌టిపి అధ్యక్షురాలు షర్మిల ఘాటుగా విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో పాదయాత్రలో 225 ప్రజాప్రస్థానంలో భాగంగా ఆమె పర్వతగిరి మండలంలోకి అడుగుపెట్టింది. ఈ క్రమంలో మొదటగా సాయిరెడ్డిపల్లి, దౌలత్‌నగర్ నుండి మధ్యాహ్నం 3గంటలకు మండల కేంద్రానికి చేరుకుంది.ఈ పాదయాత్రలో బాగంగా ఆమె నేరుగా ప్రజల ద్వారా సమస్యలు తెలుసుకుంటూ నేనున్నానంటూ ధైర్యం నింపారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఈ వర్ధన్నపేట నియోజకవర్గంలో అడుగడుగునా భూ కబ్జాలకు పాల్పడుతున్న ప్రస్తుత ఎమ్మెల్యే అరూరి రమేష్ సివిల్ కాంట్రాక్టర్‌గా ఉన్న రమేష్ ఏ వన్ కాంట్రాక్టరుగా మారాడు. భూ కబ్జాలు చేస్తూ ఆయనకు అన్యాయం జరిగిందంటే రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తాడని అన్నారు. ఈయన అరాచకాలు భరించలేక.. వర్ధన్నపేటలో సొంత పార్టీ కౌన్సిలర్లు ఎదురు తిరిగారని ఈయన అవినీతిపై నేను పేపర్‌లోనే చూశాను అన్నారు. అవస రమైతే చివరికి గుట్టలు కూడా మాయం చేసినట్లు పేపర్‌లోనే చదివాను అని పేర్కొన్నారు. ఇక స్థానిక మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయన సొంత ఊరు నుసై తం పట్టించుకోవడం లేదని ఇక్కడ ఉన్న ఏఒక్క సమస్యను కూడా పరిష్కరించాడా అని ప్రశ్నించారు. విద్యార్థులకు కనీసం ఇంటర్, డిగ్రీ కాలేజీలు కూడా లేని దుస్థితి నెలకొంది అన్నారు. 100 పడకల ఆసుపత్రి అని కట్టలేదు ఈ పర్వతగిరి మండల కేంద్రంలో ఆసుపత్రి 24 గంటలు నడిపిస్తా అన్నారు అంట కాదా ? ఈ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎక్కడైనా పంచాయతీలు అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు.

సర్కారు నిధులు ఇవ్వ దు..కేంద్రం నుంచి వచ్చే నిధులు కూడా దక్కని వ్వరు. ఎర్రబెల్లి అంటాడు... ఖాళీగా ఉన్న బీరు సీసాలు.. బ్రాందీ సీసాలు అమ్ముకొని పంచాయతీలు నడుపుకోవాలి అంటా. బిల్లులు చెల్లించక రాష్ట్ర వ్యా ప్తంగా పదుల సంఖ్యలో సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని ఉద్ధరిస్తమని 4 న్నర లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్ర ప్రజల పై ఎనలేని భారం మోపారని అన్నారు. రైతులకు రుణమాఫీ అని రైతులను మోసం చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. రాష్ట్రంలో 16 లక్షల మంది రైతులను డీ ఫాల్టర్లు గా మార్చారన్నారు.రాష్ట్రం లో ఒక రైతు బంధు తప్పా అన్ని సబ్సిడీ పథకాలు బంధు చేశారని విమర్శించారు. తెలంగాణలో వ్యవసాయం వైఎస్సార్ హయాంలో పండుగలా ఉండేదని ఇప్పుడు కేసీఆర్ పాలనలోదండుగలా మారిందని ఘాటు విమర్శలతో ముంచెత్తారు.టీఆర్ఎస్ పాలన 9 ఏళ్లలో 8 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అంటే పండుగ ఎలా అవుతుందని ప్రశ్నించారు.రాష్ట్రం ఏర్పడితే నీళ్ళు,నిధులు,నియామకాలు,దళితులకు మూడెకరాల భూమి అని చెప్పి ఒక్కటి కూడా సక్కగా చేయని ఘనత ఇక్కడి ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు.

ఈ దిక్కుమాలిన కేసీఅర్ పాలనకు స్వస్తి చెప్పాలని,రాష్ట్రం లో వై ఎస్ ఆర్ పార్టీ ఆశీర్వదించి గెలిపిస్తే వై యస్ ఆర్ పథకాలను మళ్ళీ బ్రహ్మండంగా అమలు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.ఆమె తో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్ షర్మిల ఫ్లెక్సీల చించివేత...

మంత్రి దయాకర్‌రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌పై వైఎస్‌ఆర్‌టీపీ అధ్యక్షురాలు వై ఎస్.షర్మీలా ఘాటు వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో సోమారం, జమాల్‌పురం గ్రామాల మధ్యలో ఏర్పాటు చేసి న షర్మిలా ఫ్లెక్సీలను టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహంతో చించివేశారు.

కేంద్ర బడ్జెట్ దళిత వ్యతిరేక బడ్జెట్ : కేవీపీఎస్



నవతెలంగాణ-హన్మకొండ

కేంద్ర ప్రభుత్వం 2023-24 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్ దళిత వ్యతిరేకంగా ఇది మనువాద మతోన్మాద బడ్జెట్ అని కేవీపీఎస్ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ సెంటర్లో కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మంద సంపత్ గారు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా దళితులకు వ్యతిరేకంగా ఉందని, గత బడ్జెట్ కంటే ఏడు శాతం తక్కువగా కేటాయించారన్నారు. జనాభా ప్రకారం దళితులకు 20శాతం కేటాయించాలి కానీ ఈ ప్రభుత్వం 16శాతం మాత్రమే కేటాయించిదన్నారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం భూమిలేని నిరుపేదలైన రెక్కల కష్టంపై ఆధారపడి జీవించే దళితులకు పని లేని దినాల్లో ఆసరాగా ఉంటుందని అలాంటి పథకానికి కూడా గత బడ్జెట్లో రూ.89,400 కోట్లు కేటాయించి ఈ బడ్జెట్లో కేవలం రూ.60వేల కోట్లను కేటాయించి బడ్జెట్ తగ్గించి దళితులు, నిరుపేదలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. దళితులకు పూర్తి వ్యతిరేకమైన ఈ మతోన్మాద మనువాద బడ్జెట్‌ను తగలబెట్టడమే తప్ప మరో మార్గం లేదన్నారు.

జనాభా ప్రతిపాదికన బడ్జెట్లో వాటా పెంచాలని లేనిచో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు ముడుసు నారాయణ, దూడపాక రాజేందర్, సహాయ కార్యదర్శులు గడ్డం అశోక్, కనుక కావ్య శ్రీ, రేణిగుంట్ల చందర్, చిట్యాల విజయ్, అర్షం రాంకీ ఆలకుంట యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం

మన ఊరు-మనబడిలో వెనుకబడ్డామన్న ఎంఈఓ - చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని సర్పంచ్‌ల మండిపాటు



నవతెలంగాణ-ఆత్మకూర్

మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మార్క సుమలత అధ్యక్షతన శుక్రవారం వాడివేడిగా కొనసాగింది. సర్పంచ్‌ల కోరం పూర్తిగా సమావేశానికి రావడంలేదని ఎంపీపీ అడగగా సర్పంచ్‌లను పనులు చేయాలని ఇబ్బందులు పెడుతున్నారు.. బిల్లులు అడిగితే నెలలు గడుపుతున్నారని మండలంలోని సర్పంచులు నిరసన తెలిపారు. పార్కుల నిర్వహణ, డంపింగ్ యార్డు నిర్మాణంలో, సిసి రోడ్డులు వేయడానికి లక్షల రూపాయలు అప్పులు తీసుకు వచ్చి పనులు చేస్తే బిల్లులు చెల్లించడం లేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కొత్తగట్టు, హౌస్ బూజుర్గ్,నీరుకుళ్ల గ్రామాల సర్పంచ్‌లు పెండింగ్ బిల్లులపై అధికారులపై ధ్వజమెత్తారు. మీటింగ్‌కు వచ్చి సమస్యలు చెప్పుకుంటే పరిష్కారం చూపటం లేదని సభ్యులు నిలదీశారు. బిల్లులు రాక అప్పుల భాదకు పురుగుల మందు తాగడమే మాకు మేలు అనిపిస్తుందని ఆవేదనవ్యక్తం చేశారు.గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని మండిపడ్డారు.

ఇంచార్జి ఎంఈఓ రమాదేవి మాట్లాడుతూ మన ఊరు- మన బడి కార్యక్రమంలో మండలం పూర్తిగా వెనుకబడి ఉందని సర్పంచులు,ఎంపీటీసిలు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామాల్లో మిషన్ భగీథర నీటికీ నల్ల పన్ను వసూలు చేస్తున్నారని నీరుకుళ్ళ ఎంపిటిసి అర్షం వరుణ్ గాంధీ సభ దృష్టికి తీసుకెళ్లగా ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఉన్న నల్లాలకు మాత్రమే వసూలు చేస్తారని సమాధానం ఇచ్చారు.అనంతరం ఎంపిపి మాట్లాడుతూ సర్పంచ్‌లు శక్తి మేర పనిచేస్తున్నారని త్వరలోనే బిల్లులు వస్తాయని ఓపిగ్గా ఉండాలన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో తహసీల్దారు సురేష్ కుమార్ ,వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు వరుణ్ గాంధీ,వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు ఐక్యంగా ముందుకు సాగాలి

మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గొడుగు వెంకట్



నవతెలంగాణ-సిరోలు

మండలంలోని ఉప్పరి గూడెం నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ ఏర్పాటు చేసుకున్న సందర్భంగాసమావేశం సొసైటీ చీఫ్ ప్రమోటర్ ఉపేందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గొడుగు వెంకట్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్ ముదిరాజ్‌లు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఉప్పరిగుడం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోనూతనంగా ఏర్పాటు చేసుకున్న సహకార సంఘాలకు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, 18 ఏళ్లు నిండిన ప్రతి మత్స్య కారునికి సభ్యత్వం వచ్చేలా కృషి చేయడం జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలనికోరారు. ఉచితంగా చేప పిల్లల పంపిణీకి బదులు నేరుగా సొసైటీలకు డబ్బులు వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిట్టల వెంకన్న, సిరోలు మండల అధ్యక్షులు గోల్కొండ వీరన్న, మరిపెడ మండల అధ్యక్షుడు భయ్యా ఉపేందర్, జిల్లా ఖమ్మం ఉద్యోగుల విభాగం కన్వీనర్ కోటయ్యలు పాల్గొన్నారు.

నేడు క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా దామెర క్రాస్‌రోడ్డు వద్దగల ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో నేడు (శనివారం) క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్లు డాక్టర్ తిప్పని అవినాష్, డాక్టర్ మద్ది రాహుల్ నారాయణలు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సర్వీసెస్ జడ్జి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ రమాదేవి, సీనియర్ సివిల్ జడ్జ్ ఉపేందర్ రావు, తదితరులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి ఎస్వీఎస్ ఫార్మసీ కాలేజ్, వాగ్దేవి, తాళ్ల పద్మావతి, బిట్స్, జయముఖి ఇనిస్టిట్యూట్ అఫ్ ఫార్మాసిటికల్ సైన్స్ తదితర కళాశాలలకు చెందిన విద్యార్థులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొననున్నట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

ట్రాఫిక్ ఏసీపీ మధుసూదన్



నవతెలంగాణ-కాశిబుగ్గ

రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడడం మనందరి బాధ్యత అని వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ మధుసూదన్ అన్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి హైర్‌బస్సు డ్రైవర్లకు సురక్షిత డ్రైవింగ్‌పై ములుగు రోడ్డు సమీపంలోని జోనల్ స్టాఫ్‌ట్రైనింగ్ కాలేజ్ లో శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ట్రాఫిక్ ఏసిపి మధుసూదన్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సంవత్సరానికి 13 లక్షల మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారాని అందులో లక్ష యాభై వేల మంది ఇండియాలోనే ఉన్నట్లు తెలిపారు. 55 లక్షల మంది రోడ్డు ప్రమాదంలో గాయపడుతున్నారని,ఇందులో 80శాతంపేదవారు కావడంబాధాకరమన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న కరీంనగర్‌జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం రోడ్ల పరిస్థితి మెరుగుపడిందని బస్సుల కొత్త డిజైన్ వేగంగా జరిగిన మార్పులకు అనుగుణంగా ఆర్టీసీ డ్రైవర్లు డ్రైవింగ్లో పాటించవలసిన నియమాల గురించి తెలిపారు. సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయకుండా ఎదుటి వాహనాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయాలన్నారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ శ్రీలత, ప్రిన్సిపాల్ సుధా పరిమళ, డిప్యూటీ జనరల్ మేనేజర్ మాధవరావు, కపాకర్ రెడ్డి, మోహన్ రావు, బాబు నాయక్, సురేష్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ రవీందర్‌యాదవ్‌కు రిమాండ్



నవతెలంగాణ-కాజీపేట

భూ కబ్జాదారులపై వరంగల్ కమిషనరేట్ పోలీసులు కొరాడ ఝులిపిస్తున్నారు. ఇటీవల మడికొండ పోలీసులు గ్రేటర్ వరంగల్ 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్‌పై భూ అక్రమణ కేసు నమోదు చేశారు. కాజీపేట మండలం సోమిడి శివారు ప్రాంతంలోని తాళ్లపద్మావతి ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా 5గుంటల భూమిపై కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ జక్కుల రవీందర్‌యాదవ్‌తో పాటుగా మరొక ఇద్దరు వ్యక్తులు భూమిని ఆక్రమించారని సదురు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు భూ అక్రమాలకు పాల్పడుతున్న కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్‌ను అదుపులోకి తీసుకొని శుక్రవారం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రవీందర్ యాదవ్‌కు 14 రోజుల రిమాండ్ విధించడంతో పరకాల జైలుకు తరలించినట్లు మడికొండ సీఐ వేణు తెలిపారు.

భాషాపండితులకు పదోన్నతులు కల్పించాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలుగు, హిందీ భాషాపండితులకు పరోన్నతులు కల్పించాలని పండిట్ జాక్ నాయకులు భద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రం హసన్ పర్తి బాలుర పాఠశాలలో జరుగుతు న్న 10వ తరగతి తెలుగు పశ్నపత్రములు అవగాహన కారక మంలో భాగంగా హసన్ పర్తి, కమలాపూర్, నడికూడ, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల తెలుగు భాషోపాధ్యాయులు హాజరై కోర్సు డైరెక్టర్ ప్రధానోపాధ్యాయులు బి.కుమార్, డీసీఈబీ సెక్రెటరీ రాంకిషన్ రాజ్ కి వినతి పత్రం ఇచ్చారు. భాషోపాధ్యాయులకు త్వరగా పదొన్నతులు కల్పించాలని బోధన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు విష్ణుమూర్తి, బి.వేణుగోపాల్, జీవీటీ.ప్రసాద్రెడ్డి, ఎన్. మారదని, జీవాక్షన్, భాషోపాధ్యాయులు పాల్గొన్నారు.

కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మేకల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జెడ్పిటిసి కోడెపాక సుమలత కరుణాకర్, ఎంపీటీసీ మేకల సతీష్, నడికుడా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చందు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం గ్రామంలో ఫిబ్రవరి 3 నుండి 14వ తేదీ వరకు ఉంటుందని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వంశీ రెడ్డి, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ బొల్లె బిక్షపతి, మార్కెట్ డైరెక్టర్ పూరెల్ల భాస్కర్, వైద్య సిబ్బంది, వార్డ్ మెంబర్స్, కో ఆప్షన్ నెంబర్స్, పంచాయతి కార్యదర్శి విద్యాసాగర్, ఫీల్డ్ అసిస్టెంట్ మేకల రవి, కారోబార్ శంకర్, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మూడుగ్రామాల రైతులకల నెరవేరుతున్న వేళ



నవతెలంగాణ-సంగెం

మండలంలోని తిమ్మాపురం, సంగెం, గాంధీనగర్ గ్రామాల రైతులు వ్యవసా య భూములకు వెళ్లేదారిని రూ.40 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న కారణంగా రైతన్నలకు రహదారి సౌకర్యంతో, కొన్నేళ్లుగా ఎదురు చస్తున్న రైతుల కళ నెరవేరనుందని ఎంపీపీ కందగట్ల కళావతి అన్నారు. శుక్రవారం తిమ్మాపురం నుంచి గాంధీనగర్ కెనాల్ వరకు ఉన్న మెటల్ రోడ్డును తిమ్మాపురం సర్పంచ్ గన్ను శారదసంపత్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ఆర్ఇఈజీఎస్ కింద రూ.40లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఈనిధులతో మెటల్ రోడ్డు పనులను చేపడుతున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మెటల్ రోడ్లకు బిఆర్ఎస్ హయాంలోనే మహర్దశ వచ్చిందన్నారు.పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కషితో మండలంలో అనేక అభివద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య,ప్యాక్స్ చైర్మన్ వేల్పుల కుమారస్వామీ,రైతు బంధు మండల అధ్యక్షులు కందగట్ల నరహరి,సంగెం సర్పంచ్ గుండేటి బాబు,ఎంపిటీసీ మెట్టు పల్లి మల్లయ్య,తిమ్మాపురం మాజీ సర్పంచ్ మదినేని రాంరెడ్డి,నాయకులు మునుకుంట్ల మోహన్,కోటి,చంద్రశేఖర్,అప్పే నాగార్జునశర్మ,కోడూరి సదయ్య, ఉండీల మల్లికార్జున్, పీఆర్ ఏఈ రమేష్, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వన దేవతలను దర్శించుకున్న భక్తులు

చింతల గట్టు వట్టివాగు వద్ద పోటెత్తిన జనం



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని చింతల గట్టు వట్టివాగు వద్ద కొలువుదీరిన వనదేవతలు సమ్మక్క సారలమ్మలను శుక్రవారం భారీ సంఖ్యలో మొక్కులు చెల్లించుకున్నారు

గూడూరు కొత్తగూడ గంగారం మహబూబాబాద్ కేసముద్రం మండలాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో చింతల గట్టు వంటి వాగు వద్ద వనదేవతలను దర్శించుకునేందుకు వచ్చారు బుధవారం గురువారం రోజుల్లో ఆదివాసి సంస్కతి సంప్రదాయాల మధ్య పూజల అనంతరం శుక్రవారం గద్దెలపై కొలు వివేరిన ఆదివాసి వనదేవతలను దర్శించుకున్నారు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు వనదేవతలకు బోనాలు చీర చారలు సమర్పించి అనంతరం వనదేవతల ఆధీనంలో వంటకాలతో పిల్లాపాపలతో గడిపారు గొర్లు మేకలు కోళ్లతో అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు జాతర ప్రాంగణంలో భారీగా దుకాణాలు నిలవడంతో ప్రాంతమంతా జనం తొ కిటకిటలాడింది గూడూరు జడ్పిటిసి గూగులోత్ సుచిత్ర బాలునాయక్ వనదేవతలకు చీర సారే సమర్పించి ముక్కులు చెల్లించారు ఈ ప్రాంత ప్రజలను చల్లంగా చూడాలని వనదేవతలను కోరారు భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా జాతర కమిటీ నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు భక్తులు అధికంగా రావడంతో సిఐ యాసిన్ , ఆధ్వర్యంలో పోలీసుల పర్యవేక్షణ జరిగింది ప్రధాన పూజారులు దారం సిద్ధు, కారం లక్ష్మయ్య, తాటి సుధాకర్, జాతర కమిటీ నిర్వాహ అధ్యక్షులు పెనుక నాగయ్య, కార్యదర్శి వాసం భద్రయ్య లు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు అండగా ఉంటాం : ఎంపీపీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు అండగా ఉంటామని ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు అన్నారు. మండలంలోని మల్లారం గ్రామీణ వైద్యుడు దేనవేన సత్యనారాయణ మాతృమూర్తిమ దేనవేన మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని శుక్రవారం ఎంపీపీ పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో కాగ్రెస్ నాయకులు మురళి,లింగన్నపేట శ్రీదర్,లింగయ్య పాల్గొన్నారు.

ఒకే ఈతలో మూడు లేగలు



నవతెలంగాణ-మల్హర్ రావు

ఓ ఆవు ఒకే ఈతలో మూడు లేగలకు జన్మనిచ్చిన సంఘటన మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో చోటుచేసుకుంది. ఆవు యజమాని భోగే రాజ కొమురయ్య పూర్తి కథనం ఆవు మూడో ఈతలో రెండు ఆగ, ఒక మగ లెగలకు జన్మనివ్వగా మూడు ఆరోగ్యంగా ఉన్నట్లుగా చెప్పారు. జన్యు పరమైన సంబంధించిన మార్పులతో ఇలా జరగడం సహజమని మండల పశు వైద్యాధికారిగా జగపతిరావు తెలిపారు. ఈ వింతను చూడడానికి గ్రాస్తులు తరలివచ్చారు.





సమ్మక్క సారలమ్మ మినీ జాతర @ 3వ రోజు

- తప్పిపోయిన వ్యక్తుల శిబిరాలను పీఓ తనిఖీ
- వనదేవతలను దర్శించుకున్న ప్రముఖులు

నవతెలంగాణ -తాడ్వాయి

మినీ మేడారం జాతర రెండు రోజుల నుండి వైభవంగా కన్నులపండువగా జరుగుతోంది. మూడవ రోజు శుక్రవారం కూడా సందర్శకులు అధిక సంఖ్యలో తరలొచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్రం నుండి కాకుండా, సరిహద్దు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. సమ్మక్క సారలమ్మ వనదేవతలను పలువురు ప్రముఖులు, అధికారులు దర్శించుకున్నారు. 1983లో ఏటూర్ నాగారం ఐటీడీఏ పీఓగా పనిచేసన రిటైర్డ్ ఐఎస్ అధికారి ఎంజి గోపాల్ సకుటుంబ సమేతంగా వనదేవతలను దర్శించుకున్నారు. 1983 కాలంలో ఏజెన్సీలోని ఆదివాసీలకు ప్రత్యేక చట్టాలు తెచ్చిన అధికారిగా మంచి గుర్తింపు పొందారు. ఏజెన్సీ అభివద్ధికి గతంలోనే పెద్ద పీట వేసి ఆదివాసులకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించిన ఏకైక ఐఏఎస్ అధికారిని, ఆదివాసులు, పూజారులు దగ్గరుండి దర్శనాలు చేయించారు. ప్రధాన పూజారి సిద్ధబోయిన అరుణ్ కలిసి ఎంజి గోపాల్‌ను సన్మానించారు. అసిస్టెంట్ గవర్నమెంట్ పిఎస్ అండ్ చీఫ్ సెక్రటరీ జి గణేష్, తెలంగాణ స్టేట్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి ఎస్ ఆర్ డి సి) చైర్మన్ మెట్టు శ్రీనివాస్, రాష్ట్ర ఎన్నికల సెక్రటరీ అశోక్ కుమార్, విద్యుత్ శాఖ సిజిఆర్ఎఫ్ నెంబర్ టెక్నికల్ తిరుమలరావు, విద్యుత్ శాఖ డీఈ పులుసు నాగేశ్వరరావు, మాజీ డీఈ మహేందర్, నర్సంపేట డీఈ సదానందం, 9 మండలాల ఏఈలు విద్యుత్ సిబ్బంది కుటుంబ సమేతంగా వనదేవతలను దర్శించుకున్నారు. వారందరిని పూజారులు, ఎండోమెంట్ అధికారులు ఘనంగా సన్మానించారు. అలాగే జంపన్న వాగు, ఎండోమెంట్ మంచే, బయటికి వెళ్లి మార్గాన గద్దెల వెనుక భాగాన ఉన్న మూడు తప్పిపోయిన వ్యక్తుల శిబిరాలను ఐటీడీఏపీఓ అంకిత్ సందర్శించి పరిశీలించారు. జంపన్న వాగు వద్ద సీడీపీఓ మల్లీశ్వరి ఆధ్వర్యంలో సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.



బయ్యక్కపేటలోనూ రద్దీ

సమ్మక పుట్టిన ఊరు బయ్యక్కపేటలో మండే మెలిగే పండుగ సందర్భంగా భక్తుల రద్దీ ఇంకా కొనసాగుతుంది. పూజార్లు చంద గోపాల్, చందా రఘుపతి, చందా కళ్యాణ్, చందా పరమయ్య ఆధ్వర్యంలో పూజారులు గత మూడు రోజుల నుండి సమ్మక్కకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.



విభజన హామీల అమలుకు
సీపీఐ భారీ పాదయాత్ర : టి శ్రీనివాస్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

విభజన హామిల అమలుకు సిపిఐ నేతృత్వంలో మార్చి 17వ తేదీ నుండి మహబూబాబాద్ జిల్లా బయ్యారం నుండి భారీ పాదయాత్రను ప్రారంభించనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం హన్మకొండ సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పాదయాత్రలో 500 మందితో ఎర్రదండు లాంగ్ మార్చ్ పేరుతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ యాత్ర ఏప్రిల్ 17న హైద్రాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ముగుస్తుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ పాదయాత్రలో భాగంగా ఆరు చోట్ల బహిరంగసభలను నిర్వహించనున్నామన్నారు. బయ్యారంలో ప్రారంభమయ్యే పాదయాత్ర మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల మీదుగా పాదయాత్ర కొనసాగుతుందన్నారు. వరంగల్ ఇస్లామియా కాలేజీ మైదానంలో జరిగే బహిరంగసభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, హన్మకొండలో కెడిసి మైదానంలో జరిగే బహిరంగసభకు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ హాజరుకానున్నారని తెలిపారు. పాదయాత్రలో ముఖ్యంగా గడిచిన తొమ్మిదేళ్లపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిలో జరిగిన నిర్లక్ష్యం, 2014 నుండి విభజన హామిలను అమలు చేయకుండా కేంద్రం చేస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టడం జరుగుతుందన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయంతోపాటు సాగునీటి ప్రాజెక్టులు, వరంగల్ టెక్స్‌టైల్స్ పరిశ్రమకు నిధులు కేటాయించలేదన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి ప్రైవేటీకరణ నిలిపివేయాలని, సింగరేణి ఆధ్వర్యంలోనే మైనింగ్ జరపాలన్నారు. జనగామ నుండి హైద్రాబాద్ వరకు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు డిమాండ్‌ను పాదయాత్ర ద్వారా ప్రభుత్వం ముందుంచుతామన్నారు. విభజన హామిలపై స్థానిక బిజెపి నేతలు స్పందించాలన్నారు. ఈ పాదయాత్రను, బహిరంగసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్ జిల్లాల కార్యదర్శులు మేకల రవి, కర్రె బిక్షపతి, బి. విజయసారథి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



మాదకద్రవ్యాల వినియోగంతో అనేక అనర్థాలు

- అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మాదకద్రవ్యాల వినియోగంతో పిల్లల్లో, యువతలో అనేక అనర్థాలు కనిపిస్తున్నాయని, మాదకద్రవ్యాల వినియోగాన్ని, దాని అక్రమ రవాణాను నిరోధించడంలో వివిధ శాఖల అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో పిల్లల్లో డ్రగ్స్, మాధక దవ్యాల వినియోగము, అక్రమ రవాణా నిరోధం పై జిల్లాలో జాయింట్ యాక్షన్ ప్లాన్ ఇంప్లిమెంటేషన్ పైన పోలీస్ శాఖ విద్యాశాఖ, ఎక్సైజ్ శాఖ, డ్రగ్ కంట్రోల్ అథారిటీ, సోషల్ వెల్ఫేర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల రవాణా వినియోగం పై వివిధ శాఖల బాధ్యతలను వివరించారు. అందులో భాగంగా షెడ్యూల్ ఎక్స్, హెచ్ మందులను విక్రయించే మెడికల్ షాపుల్లో ప్రధానంగా సిసి టీవీ కెమెరాల ఏర్పాటు, మందుల వివరాలు అన్నింటిని ఆన్లైన్లో నమోదు చేయాలని, అలాగే 18 సంవత్సరాలలోపు పిల్లలకు ప్రమాదకరమైన మందులు విక్రయించరాదని హెచ్చరించారు. మాదకద్రవ్యాల తీసుకోవడం వల్ల కలిగేటువంటి అనర్థాలను వివరించి, దానివల్ల కలిగే అనర్థాలను, దుష్ఫలితాలను పిల్లలకు వివరించి అవగాహన కలిగించాలని సూచించారు. ఇందుకోసం అవసరమైతే స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలకు వంద మీటర్ల దూరంలో మద్యం దుకాణాలు ఉండరాదని, జిల్లా స్థాయిలో ఎక్సైజ్ శాఖ సర్క్యులర్లు జారీ చేయాలని, పాఠశాలలు కళాశాల సమీపంలో ఉన్న మద్యం షాపులపై సర్వే నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖకు ఆదేశించారు. చైల్డ్ వెల్ఫేర్, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పాఠశాలల్లో చుట్టుపక్కల మద్యం పొగాకు ఉత్పత్తులు, సిగరెట్లు విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి కోర్నెలియస్, బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ ఉప్పలయ్య, జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ బాలకష్ణ, డిస్ట్రిక్ట్ ఎక్సైజ్ అధికారి విష్ణు ప్రియ, సెక్టోరియల్ ఆఫీసర్ నరసింహారావు, డాక్టర్ అశోక్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వెట్టి చాకిరీలో పంచాయతీ కార్మికులు

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు

నవతెలంగాణ-పాలకుర్తి



అరకొర వేతనాలతో వెట్టి చాకిరీలో మగ్గుతూ గ్రామాలను శుభ్రం చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు ఆరోపించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు నిర్ణయించాలని, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12 నుండి పాలకుర్తి నియోజకవర్గంలో ప్రారంభమయ్యే పాదయాత్ర వాల్ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, డిమాండ్ల సాధన కోసం చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితో పాలకుర్తి నుంచి ఈనెల 12న పాదయాత్రను ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు సుదీర్ఘకాలం పోరాటం చేస్తే ప్రభుత్వం ఎలాంటి ప్రాతిపదిక లేకుండా ఆశాస్త్రీయంగా జీవో నెంబర్ 51 తెచ్చిందన్నారు. జీవో 60 ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు రూ. 16500. కారోబార్ బిల్ కలెక్టర్లకు 19500, కంప్యూటర్ ఆపరేటర్లకు 22,750 వేతనం చెల్లించాలని, చట్టం ప్రకారం పంచాయతీ సిబ్బందిని అందరినీ పర్మినెంట్ చేసి కారోబార్ బిల్ కలెక్టర్ లకు స్పెషల్ స్టేటస్ కల్పించి వారిని అసిస్టెంట్ కార్యదర్శిలుగా నియమించాలన్నారు. ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న, గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు సమ్మయ్య, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బసవ రామచంద్రం,,గుర్రం లాజర్, గుర్రం రాజు, ప్రతాప్,తెలంగాణ రజక వత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదర్, మాసంపల్లి నాగయ్య, మంద సంపత్, దండంపెల్లి సోమన్న, యాకయ్య, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా రెడ్ కలర్ డే

- సుధా టెక్నో స్కూల్లో ఆకట్టుకున్న వేడుకలు

నవతెలంగాణ-పాలకుర్తి

రెడ్ కలర్ డేను పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో గల సుధా టెక్నో స్కూల్లో రెడ్ కలర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ రాపాక విజయ్ మాట్లాడుతూ.. టెక్నో స్కూల్లో నిర్వహించిన రెడ్ కలర్ డే వేడుకలు ఆకట్టుకు న్నాయని అన్నారు. పిల్లలకు ప్రాథమిక రంగులలో ఎరుపు రంగు ముఖ్యమైనది అన్నారు. ఎరుపు రంగు కలిగిన వివిధ వస్తువులైన పండ్లు, పువ్వులు, కూరగాయలు, ట్రాఫిక్ సిగ్నల్, పోస్ట్ బాక్స్ లాంటి వాటిని విద్యార్థులతో ప్రదర్శింప చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలిమ, శరత్, దిలీప్, శైలజ, శిరీష,చైతన్య,రజిత, సోని,రజిని, సదాలక్ష్మి, సెంతిల్, విజయ, శిల్ప సురేష్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.




ఖాతాదారుల అభ్యున్నతికి సొసైటీ సహకారం అందించాలి

- జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని

నవతెలంగాణ - కాటారం

ఖాతాదారుల అభ్యున్నతికి గోదావరి అర్బన్ మల్టీ కోఆపరేటివ్ సొసైటీ సహకారం అందించాలని జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహరిసిన రాకేష్ కోరారు. శుక్రవారం గోదారి మల్టీ కోఆపరేటివ్ సొసైటీ(నాందేడ్) ముద్రించిన క్యాలెండర్‌ను కాటారం బ్రాంచ్‌లో జడ్పీ చైర్ పర్సన్ ఆవిష్కరించి మాట్లాడారు. 670 మంది ఖాతాదారులతో నడుస్తున్న కోపరేటివ్ సొసైటీ చిరు వ్యాపారులకు, ఉద్యోగస్తులకు రుణాలు ఇస్తోందన్నారు. కోఆపరేటివ్ సొసైటీ ప్రథమంగా వచ్చిన సందర్భంగా మొదటి ఖాతాదారుడైన శ్రీ అలేఖ్య ఏజెన్సీస్ ప్రొప్రైటర్ అరిగెల జనార్థన్ (ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ) తో జెడ్పి చైర్ పర్సన్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాటారం ఉప సర్పంచ్, సబ్ డివిజన్ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నాయని శ్రీనివాస్, మేనేజర్ గూడ లవడు, క్యాషియర్ తోట రాజు, సిబ్బంది వెంకటస్వామి సురేష్, సీనియర్ పాత్రికేయుడు సారయ్య, తదితరులు పాల్గొన్నారు

స్టేషన్ ఎదుట మహిళా సంఘాల సభ్యుల ఆందోళన

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల పరిధి సోలిపూర్ గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న స్త్రీనిధి రుణాలు చెల్లింపులో సీఏలు మేడిచెర్ల లింగం, మీనా అవకతవకలకు పాల్పడగా వారిని సంఘాల సభ్యులు బుధవారం ఇద్దరు సీఏలతో పాటు, సీసీని సొసైటీ గోదాములో నిర్బంధించారన్నారు. సీఏ మీనాపై గ్రామానికి చెందిన దండం శ్రీనివాస్ దాడి చేశాడని పోలీస్‌లకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు కుటుంబసభ్యుడు ఒకరు మహిళా సంఘాల సభ్యులను అసభ్యపదజాలంతో దూషించాడని తెలిపారు. ఆందోళనకారులతో ఎస్సై నరేష్ మాట్లాడి సదరు వ్యక్తిపై చర్యలు తీసుకుంటామని హామీనివ్వడంతో ఆందోళన విరమించారు. ఇరుపక్షాల వారి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టనున్నట్లు ఎస్సై తెలిపారు.

నిరుపేద ఎస్సీలు అందరికీ దళితబంధు ఇవ్వాలి

- కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ధర్నా

నవతెలంగాణ-భూపాలపల్లి



నిరుపేద ఎస్సీ లందరికీ దళిత బంధు ఇవ్వాలని దళితబంధు విధివిధానాలను ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శాస్త్రాల తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడెపాక సంజీవయ్య డిమాండ్ చేశారు శుక్రవారం జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు హాజరై మాట్లాడుతూ... దళితబంధులో ఎమ్మెల్యేలకు పూర్తి అధికారం ఇవ్వడంతో అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందన్నారు. దాన్ని గుర్తించి ఇప్పుడూ కలెక్టర్ లకు పూర్తి అధికారం ఇచ్చారని, కానీ దళిత బంధు పథకం విధి, విధానాలను ప్రకటించాలని కోరారు. ఒక్కో నియోజకవర్గం దాదాపు 30వేల నుండి 40వేల ఓటర్లు ఉంటారని, నియోజకవర్గనికి 20వేల దళితబంధు ఇవ్వాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి మాటకు కట్టుబడి వర్గీకరణకు చొరవ తీసుకోవాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయ ఏవో మహేష్ బాబుకు అందజేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్, జిల్లా కార్యదర్శి పుల్ల సతీష్ , నియోజకవర్గ ఇంచార్జి శిలపాక హరీష్, జిల్లా అధికార ప్రతినిధి మేకల ఓంకార్, టేకుమట్ల మండల అధ్యక్షులు రేణుకుంట్ల రాము, నాయకులు కల్వల సమ్మయ్య, మైస సదానందం పాల్గొన్నారు.

బతుకుదెరువుకు వచ్చి అనంత లోకాలకు

- 765 కేవీ టవర్ నుండి పడి పశ్చిమ బెంగాల్ వాసి మృతి

నవతెలంగాణ-పాలకుర్తి

బతుకుదెరువు కోసం వచ్చిన కార్మికుడు 765 కెవి విద్యుత్ లైన్ టవర్ పైనుండి పడి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని కొండాపురం శివారు మేకల తండా సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులతో పాటు పాలకుర్తి సెకండ్ ఎస్సై యాకూబ్ హుస్సేన్ తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ బెంగాల్ మాల్డా జిల్లా కక్కరియ మండలం సులూన్ గంజ్ గ్రామానికి చెందిన ఫకీర్ అలీ తన కుమారుడు మాసూమ్ అలీతో కలిసి బతుకుదెరువు కోసం ఐదు నెలల క్రితం 765 కేవీ విద్యుత్ లైన్ నిర్మాణం కోసం వచ్చాడు. వరూర కర్నూల్ ట్రాన్స్మిషన్ కంపెనీకి చెందిన బుల్బుల్ హసన్ వద్ద ఫకీర్‌అలీ వాచ్ మెన్ గా పనిచేస్తున్నాడు. మాసూమ్ అలీ (25) ఫిట్టర్ గా పనిచేస్తున్నాడు. రోజువారి పనిలో భాగంగా మాసూం అలీ టవర్ పై పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు జారీ కింద పడగా గాయపడ్డాడు. మెరుగైన చికిత్స కోసం పాలకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫకీర్ అలీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎక్కడో పుట్టి బతుకుదెరువు కోసం వచ్చి ఇక్కడ మరణించాడని స్థానికులు కన్నీరు మున్నీరై విలపించారు.

రాహుల్ గాంధీ పాదయాత్ర విజయవంతం

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా విజయవంతమైందని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని కొయ్యూర్ అటవీప్రాంతంలోని గిరిజన ఆదివాసీల ఆరాధ్యదైవం కోయకుంట్ల నాగులమ్మ వన దేవతను దర్శించుకొని నాగులమ్మ జాతరలో పాల్గొని పూజలు చేసి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. నాగులమ్మ ఆలయ ఆవరణంలో నూతన నంగా ఏర్పాటు చేసిన సమ్మక్క-సారలమ్మ గద్దెలను దర్శించుకున్నారు. టిపిసిసి ఆధ్వర్యంలో ఈ నెల 6నుంచి చేపడుతున్న హాత్ సే హాత్ పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొ%శీ%డయ్య, రమేష్ రెడ్డి, వొన్న తిరుపతి రావు, మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ, నాయకులు విజయగిరి సమ్మయ్య పాల్గొన్నారు.

పేదల పక్షపాతి కేసీఆర్ : సర్పంచ్

నవతెలంగాణ - ములుగు

పేదల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని పంచోత్కులపల్లి సర్పంచ్ మాలోత్ రవీందర్ అన్నారు. ములుగు మండలం రాయినిగూడెం పిహెచ్సి పరిధిలోని పంచోతుకులపల్లి గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు ప్రోగ్రాంను ఆయన ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో క్యాంపుకు వసతుల ఏర్పాట్లు చేసి సర్పంచ్ మాట్లాడారు. కంటి వెలుగును ప్రజలందరూ వినియో గించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. వైద్యాధికారి శ్రావణ్, ఆప్తమాలిక్ వినయ్, డీఈవో మమత, హెల్త్ సూపర్వైజర్ ఉష, ఏఎన్ఎంలు కేశబాయి, సుజాత, ఆశాలు కవిత, రజిత, శ్యామల,స్వర్ణ, పంచాయతీ కార్యదర్శి స్వర్ణ, ఎంపీటీసీ మాసిపెద్ది పుష్ప సత్యనారాయణ, ఉప సర్పంచ్ లింగంపల్లి సుమతి రవీందర్, వార్డు సభ్యులు మాసిపెద్ది రాజేశ్వరరావు పాల్గొన్నారు.

అధికారులను కలిసిన సేవాలాల్ సేన

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షుడు భుక్యా సురేష్ అధ్వర్యంలో సేన నాయకులు శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీ శాఖ అధికారి భూక్యా లావాణ్య, పోలీస్ స్టేషన్‌లో సీఐ రాజిరెడ్డిని, ఎస్సై రామకష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా అధికారులను సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ నెలలో జిల్లాలో కేంద్రంలో జరిగే సేవాలాల్ జయంతి వేడుకలకు హాజరు కావాలని ప్రత్యేకంగా కోరినట్లు సురేష్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సేవాలాల్ సేన జిల్లా మహిళ అధ్యక్షురాలు దరావతా శారధబాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు వాలునాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మధుకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

4 నెలల నుండి జీతాలు రావడం లేదు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సుమారు 12 మంది శానిటేషన్ వర్కర్లకు నాలుగు నెలల నుండి జీతాలు రావడం లేదని వర్కర్లు వాపోయారు. శుక్రవారం జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిన్ రాకేష్ ఆస్పత్రిని తనిఖీకి రాగా వారు కలిసి విన్నవించారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి జీతాలు వచ్చే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

నవతెలంగాణ-లింగాల గణపురం

మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ ద్వారా నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత అందరిపై ఉందని సర్పంచ్ చిట్ల స్వరూప రాణి భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలం లోని నెల్లుట్ల గ్రామ పరిధి ప్లాంటేషన్ శాసరింగ్ మొక్కలకు నీరు పోసేందుకు గుండి తవ్వకాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ పట్ల అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని కుదురుపల్లి గ్రామంలో మహాదేవపూర్ ఎస్ఐ రాజకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆన్లైన్ మోసాలు, ఓటిపీ, ఆన్లైన్ గేమ్స్ తదతర వాటిల ద్వారా జరిగే మోసాలపై అవగాహన కల్పించారు. కానిస్టేబుల్ కిషన్, తిరుపతి సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మండలంలోని కుదురుపల్లి ఎక్స్ రోడ్ వద్ద శుక్రవారం మహదేవపూర్ ఎస్సైరాజ్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ప్రతి వాహనదారుడు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు

పూర్తిస్థాయి మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-బచ్చన్నపేట

పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు, బచ్చన్నపేట మండల కమిటీని పూర్తిస్థాయిలో ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో పూర్తిస్థాయి మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా అల్వాల ఎల్లయ్య, ఉపాధ్యక్షులు గా గార్లపాటి మహిపోల్ రెడ్డి, జంగిటి రాజు, బాల్నె రాజేష్, ఈర్ల శివారములు,పరిదే సత్తయ్య, ప్రచార కార్యదర్శిగా జంగిలి స్వామి, మండల కోశాధికారి గా దేవరకొండ రమేష్ ,మండల కార్యదర్శులుగా అరుకల శ్రీనివాస్, నుకల భూపాల్ రెడ్డి, నర్మెట్ట చంద్ర మౌళి, పొన్నాల కనకయ్య, దాసరం కిష్టయ్య, పందిపెళ్లి నర్సి రెడ్డి,అవాదుత శ్రీనివాస్ ,బంధారం రాజు, అబ్బసని కుమారస్వామితోపాటు సహాయ కార్యదర్శులను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి ,కిసాన్ స్టేట్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ కోడూరి మహాత్మా చారి, సర్పంచ్ గట్టు మంజుల మల్లేష్, ఓబీసీ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వం అప్పుల ప్రభుత్వం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మోడీ హయాంలో అప్పుల మయంగా మార్చిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 8 ఏండ్లలో మోడీ ఒక్కడే చేసిన అప్పు రూ.114 లక్షల కోటు అన్నారు. ఇంత అప్పుతో దేశంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి కానీ పేదరిక నిర్మూలన కానీ ఎక్కడా జరగలేదన్నారు. సామాన్యులకు కేంద్ర బడ్జెట్ ఉపయోగపడదని తెలియజేశారు. వ్యాపార ధోరణితో పెట్టుబడిదారులకు దోచిపెట్టే విధంగా బడ్జెట్ ఉందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం కరోనాకాలంలో సైతం ఎందరో నిరుపేదలకు ఉపాధినిచ్చిందన్నారు. 2021 నుంచి క్రమంగా గ్రామీణ ఉపాధి కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గిస్తూ, నిరుపేదలకు ఉపాధి లేకుండా చేస్తోందన్నారు. వ్యవసాయ కూలీలను స్కీం వర్కర్లను కార్మికులను పట్టించు కోవడం లేదన్నారు. రైతుల వాడే ఎరువుల సబ్సిడీ తగ్గించడం సమంజసం కాదన్నారు. మండల కమిటీ సభ్యులు, కాటా సుధాకర్, నల్ల తీగల శ్రీనివాస్, రాజు, సోమయ్య, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.